www.prajanaava.in
Telugu Daily
# ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పేజీలు : 8 | వెల రూ.5.00

ప్రజానావ పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
☎ : 99484 33277 / 7288825681

Published from: Karimnagar, Circulated to : Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar
కరీంనగర్ | సంపుటి : 02 | సంచిక : 270 | ఆదివారం | 23 మార్చి, 2025

## అందరూ దొంగలే..



స్టాలిన్ మీటింగ్‌లో పాల్గొన్న అందరికీ అవినీతి చరిత్ర

బీజేపీ అధ్యక్షుడి రేసులో నేను లేను

కేంద్ర మంత్రి బండిసంజయ్ కామెంట్స్

04

వ్యాపారులను మోసం చేసిన

## కేటుగాడు

అమెరికా డాలర్లు, గోల్డ్‌లతో పరారీ

ఇద్దరు వ్యాపారుల దృష్టి మరల్చిన కేటుగాడు ఏకంగా అర కిలో బంగారం, 18 వేల అమెరికన్ (యూఎస్) డాలర్లు ఎత్తుకెళ్లాడు. ఘటనపై కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

04





మళ్లీ అధికారం

## మనదే!

- ఒంటరిగానే పోటీ చేసి గెలుస్తాం
- ఏపీలో కూటమి వల్లనే బాబు విజయం
- కోరుకంటి చందర్ బృందంతో కేసీఆర్

02



దక్షిణాదిని దెబ్బతీసే

# కుట్ర

- ఆమోదయోగ్యం కాని డీలిమిటేషన్ వద్దు
- సీట్ల పెంపు లేకుండా డీలిమిటేషన్ చేయాలి
- ఆర్థికంగానూ దక్షిణాదికి కేంద్రం మొండిచేయి
- చెన్నై సమావేశంలో సీఎం రేవంత్ విమర్శలు

చెన్నై: డీలిమిటేషన్.. ఇప్పుడు దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. ఎక్కడ విన్నా డీలిమిటేషన్ గురించే చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సారథ్యంలో డీలిమిటేషన్‌పై చెన్నైలోని ఐటీసీ ఛోళా హోటల్‌లో దక్షిణాది రాష్ట్రాల సీఎంలు, విపక్షనేతలు సమావేశం అయ్యారు. దీంతో రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు వాటిల్లే నష్టంపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి డీలిమిటేషన్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నామన్నారు. జనాభా ప్రాతిపదికన ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. దక్షిణాది ప్రాతినిధ్యం తగ్గించే ప్రయత్నాలను అడ్డుకోవాల్సి ఉందన్నారు. పన్నుల రూపంలో కేంద్రానికి రాష్ట్రాలు భారీగా చెల్లిస్తున్నా.. తక్కువ మొత్తంలోనే

మిగతా 2 లో



## రాష్ట్రవ్యాప్తంగా దావత్ ఏ ఇఫ్తార్

- నిధులకు కొరత లేదన్న డిప్యూటీ సీఎం
- రంజాన్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశం

02

దావత్ ఏ ఇఫ్తార్ ను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. శనివారం అసెంబ్లీ సమావేశ మందిరంలో ఇఫ్తార్ విందు, రంజాన్ పండుగ ఏర్పాట్లను ఆయన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి సమీక్షించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహించే ఈ కార్యక్రమాలకు ఎలాంటి నిధుల కొరత లేదని డిప్యూటీ సీఎం తెలిపారు.

02

## మందబలంతో ప్రజాస్వామ్యాన్ని నడపలేరు

- డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం వాటిల్లే ప్రమాదం
- కావాలనే కేంద్రం దక్షిణాది రాష్ట్రాలపై తీవ్ర వివక్ష
- మాజీ మంత్రి కేటీఆర్



03

ఆన్‌లైన్ మనీ గేమింగ్ సంస్థలపై

## కొరడా

- 2400 బ్యాంక్ ఖాతాలు సీజ్ చేసిన డీజీపీ
- రూ.126 కోట్లను ఫ్రీజ్ చేసినట్లు వెల్లడి

02

## సీట్లు తగ్గితే మన వాయిస్ తగ్గుతుంది



02

- మన అభిప్రాయ వ్యక్తీకరణ బలం కోల్పోతాం
- సొంత దేశంలోనే అధికారం కోల్పోయిన పౌరులమవుతాం
- డీలిమిటేషన్‌పై చర్చలో స్టాలిన్

## మంత్రి కోమటిరెడ్డిపై బీఆర్ఎస్ హక్కుల నోటీస్



02

నాగపూర్ అల్లర్లపై

## సీఎం సమీక్ష

- దాడులకు పాల్పడిన వారి నుంచే నష్టపరిహారం వసూలు
- 104 మంది నిందితులను గుర్తింపు
- 92 మందిపై ఇప్పటికే చర్యలు
- వీరిలో 12 మంది మైనర్లు కూడా
- ముఖ్యమంత్రి ఫడ్నవీస్ వెల్లడి

02





02

## మేకిన్ ఇండియాతో ఊదరగొట్టిన మోడీ

- తయారీ రంగం పూర్తిగా నిర్వీర్యం
- ఎక్స్‌లో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే విమర్శలు

హైదరాబాద్ మెట్రో

## సంగతేంటి?

- అలాంటి వారు చేస్తే.. మేమంతా నమ్ముతాం కదా
- తప్పు తెలుసుకుని యాడ్ డబ్బులు కూడా ఇచ్చేశా
- అనన్య నాగళ్ల వెల్లడి

03





02

తమ్ముడూ.. నీ లైఫ్ స్టైల్ వేరు..

## నా స్టైల్ వేరు!

- నియోజకవర్గంలో నేను తిరిగినట్లు నువ్వు తిరగలేవు
- హైదరాబాద్‌లో తిరిగే వారికి వ్యవసాయం ఏమి తెలుసు
- వరివేస్తే ఉరే అని కేసీఆర్ అనలేదా
- పాడి కౌశిక్ రెడ్డికి సీతక్క ఘాటు సమాధానం

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..



# రాష్ట్రవ్యాప్తంగా దావత్ ఏ ఇఫ్తార్

## నిధులకు కొరత లేదన్న డిప్యూటీ సీఎం



**ప్రజానావ, హైదరాబాద్ :** దావత్ ఏ ఇఫ్తార్ ను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. శనివారం అసెంబ్లీ సమావేశ మందిరంలో ఇఫ్తార్ విందు, రంజాన్ పండుగ ఏర్పాట్లను ఆయన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి సమీక్షించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహించే ఈ కార్యక్రమాలకు ఎలాంటి నిధుల కొరత లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆహారంలో నాణ్యత, ప్రోటోకాల్, సౌకర్యాల కల్పనలో అధికారులు ఎలాంటి రాజీ పడాల్సిన అవసరం లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఏర్పాట్లలో అధికారులు ఏమాత్రం అశ్రద్ధ వహించరాదని, చిన్న పొరపాటుకు అవకాశం లేకుండా చూడాలని డిప్యూటీ- సీఎం తెలిపారు. లా అండ్ ఆర్డర్, ఎలక్ట్రిసిటీ-, మంచినీరు వాటి అంశాలు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని కోరారు. ఏర్పాట్లలో ఎలాంటి అనుమానాలు, ఇబ్బందులు ఎదురైనా అధికారులు మొహమాట పడకుండా జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ లేదా తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ఏర్పాట్లకి సంబంధించి రోజువారి సమీక్షను ప్రభుత్వ సలహాదారు, ఏర్పాట్ల కమిటీ- వైస్ చైర్మన్ షబ్బీర్ అలీ రోజువారి సమీక్ష చేస్తారని తెలిపారు.సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులకు ఏలాంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, దావత్ ఏ ఇఫ్తార్ కు కూడా ఘనంగా ఏర్పాట్లు- చేస్తామని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ మాట్లాడుతూ మా ప్రభుత్వం దావత్ ఏ ఇఫ్తార్ ను ఘనంగా నిర్వహిస్తుందని అన్నారు. సమావేశంలో అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డిపై బీఆర్ఎస్ నోటీస్



**ప్రజానావ, హైదరాబాద్ :** తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను మాజీ మంత్రి హరీశ్‌రావు నేతృత్వంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలిశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రిగా ఉండి అన్ని అబద్ధాలు మాట్లాడుతున్నాడని స్పీకర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఫిర్యాదు చేశారు. సభను తప్పు దోవ పట్టిస్తున్నారు అని చెప్పారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై తక్షణమే చర్య తీసుకోవాలని స్పీకర్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరారు.

# హిందీ రచయిత శుక్లాకు జ్ఞానపీఠ్

## తొలిసారి ఛత్తీస్‌గఢ్ రచయితకు అవార్డు



**న్యూఢిల్లీ:** ప్రముఖ హిందీ రచయిత వినోద్ కుమార్ శుక్లాకు శనివారం భారతదేశపు అత్యున్నత సాహిత్య గౌరవం జ్ఞానపీఠ్ అవార్డుకు ఎంపికయ్యారు. 59వ జ్ఞానపీఠ్ అవార్డు శుక్లాని వరించింది. ఛత్తీస్‌గఢ్ నుంచి తొలిసారిగా ఈ అవార్డునను అందుకున్న వ్యక్తిగా నిలిచారు. 88 ఏళ్ల శుక్లా కథా రచయిత, కవి, వ్యాసకర్తగా ప్రసిద్ధి చెందారు. ఈ అవార్డును అందుకున్న 12వ హిందీ రచయితగా శుక్లా నిలిచారు. ఈ అవార్డుతో పాటు రూ. 11 లక్షల నగదు బహుమతి, సరస్వతి కాంస్య విగ్రహం, ప్రశంసా పత్రాన్ని ఇస్తారు. ప్రముఖ కథకురాలు, జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత ప్రతిభా రే అధ్యక్షతన జరిగిన జ్ఞానపీఠ్ ఎంపిక కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నునంచి ఈ అవార్డు అందుకున్న మొదటి రచయిత వినోద్ కుమార్ శుక్లా. హిందీ సాహిత్యం, సృజనాత్మక, విలక్షణమైన రచనా శైలికి ఆయన చేసిన అత్యుత్తమ కృషికి ఈ గౌరవాన్ని ప్రదానం చేస్తున్నాము' అని కమిటీ- ఓ ప్రకటనలో తెలిపింది. విలక్షణమైన భాషా నిర్మాణం, భావోద్వేగ రచనలకు పేరుగాంచిన శుక్లా 1999లో తన 'దీవార్ మే ఏక్ ఖిర్కీ రహతి థి' పుస్తకానికి సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్నారు. 1961లో స్థాపించబడిన జ్ఞానపీఠ్ అవార్డును మొదట మలయాళ కవి జి. శంకర కురుప్‌కు 1965లో 'ఓడక్కుళల్' అనే కవితా సంకలనం కోసం ఇచ్చారు.

# సన్నీ యాదవ్ ముందస్తు బెయిల్ పిటిషన్

## విచారణను 24కు వాయిదా వేసిన హైకోర్టు

**ప్రజానావ, హైదరాబాద్:** తెలుగు మోటోవ్లాగర్‌గా, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా పేరొందిన బయ్యా సన్నీ యాదవ్ మరోసారి వార్తల్లో నిలిచాడు. సూర్యాపేట జిల్లాలోని నూతనకల్ పోలీస్ స్టేషన్‌లో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన ఆరోపణలపై నమోదైన కేసులో అతను ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించాడు. ఈ కేసు సంబంధించి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. అయితే తదుపరి విచారణను మార్చి 24కి వాయిదా వేసింది. సన్నీ యాదవ్‌పై మార్చి 5న నూతనకల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. అతను తన సోషల్ మీడియా ఖాతాల ద్వారా ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను పలుమార్లు ప్రమోట్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ విషయంపై స్థానిక పోలీసులు ఫిర్యాదు ఆధారంగా చర్యలు తీసుకున్నారు. కేసు నమోదైన తర్వాత సన్నీ యాదవ్ పరారీలో ఉన్నట్లు- తెలుస్తోంది, దీంతో అతని కోసం లుకౌట్ నోటీసులు కూడా జారీ అయ్యాయి. పోలీసులు అతన్ని త్వరలో పట్టుకుంటామని పోలీసులు పేర్కొన్నారు. ఈ కేసులో అరెస్టు నుంచి తప్పించుకోవడానికి సన్నీ యాదవ్ హైకోర్టులో ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది, కానీ తదుపరి నిర్ణయం తీసుకునేందుకు మరింత సమయం కావాలని, విచారణను మార్చి 24కు వాయిదా వేసింది.

# దక్షిణాదిని దెబ్బతీసే కుట్ర

మొదటి పేజీ తరువాయి



తిరిగి పొందుతున్నామని పేర్కొన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనుందన్న విషయమై చర్చించేందుకు డీఎంకే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి రేవంత్‌రెడ్డి హాజరై మాట్లాడారు. తెలంగాణలో వేగవంతమైన ఆర్థిక అభివృద్ధిని సాధించాం. జీఎస్‌డీపీ, తలసరి ఆదాయంలోనూ వృద్ధి సాధించాం. తెలంగాణలో సుపరి పాలనతోపాటు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. పన్నుల రూపంలో కేంద్రానికి భారీగా చెల్లిస్తున్నా.. తక్కువ మొత్తంలో తిరిగి పొందుతున్నాం. రూపాయి చెల్లిస్తే.. తమిళనాడుకు 26 పైసలు తిరిగొస్తున్నాయి. కర్ణాటకకు 16 పైసలు, తెలంగాణకు 42 పైసలు, కేరళకు 49 పైసలు మాత్రమే లభిస్తున్నాయి. కానీ, బిహార్ మాత్రం రూపాయికి రూ. 6.06 పొందుతోంది. యూపీకి రూ. 2.03, మధ్యప్రదేశ్‌కు రూ. 1.73 మేర లభిస్తోందని రేవంత్‌రెడ్డి వివరించారు. ఆర్థికంగా,రాజకీయంగా రాణిస్తున్న రాష్ట్రాలకు రాజకీయ పరిమితులు విఘాతం సృష్టిస్తాయి. డీలిమిటేషన్.. రాష్ట్రాల మధ్య రాజకీయ అసమానత్వం తీసుకువస్తుంది. పారదర్శకంగా లేని ఈ విధానంపై భాజపాను కట్టడి చేయాల్సి ఉందని హెచ్చరించారు లోక్‌సభ సీట్లు పెంచవద్దు.. రాష్ట్రాల్లో అంతర్గత డీలిమిటేషన్ చేపట్టాలి. 1976లో లోక్‌సభ సీట్లు పెంచకుండానే డీలిమిటేషన్ చేపట్టారు. ప్రధాని మోదీ కూడా లోక్‌సభ సీట్లు పెంచకుండా దీనిని చేపట్టాలని రేవంత్ కోరారు. కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దీనివల్ల కలిగే విపరిణామాలను చర్చించాల్సి ఉందన్నారు. న్యాయబద్ధం కానీ డీలిమిటేషన్ పై మనం బీజేపీని అడ్డుకోవాలి.. ఇది రాజకీయ అసమానతలకు దారి తీస్తుంది.. వాజ్ పేయి కూడా లోక్ సభ సీట్లు- పెంచకుండానే డీలిమిటేషన్ చేశారు.. నరేంద్ర మోడీ కూడా అదే పని చేయాలి.. లోక్ సభ సీట్లు పెంచకూడదు.. జనాభా ప్రతిపదికన నియోజకవర్గ పునర్విభజన దక్షిణాది అంగీకరించదు.. దక్షిణాదిలో కుటుంబ నియంత్రణను సమర్థంగా అమలు చేశామని అన్నారు. ఉత్తరాది రాష్ట్రాల్లో కుటుంబ నియంత్రణ అమలు కాలేదు.. ఆర్థిక అభివృద్ధి, జీడీపీ, ఉద్యోగ కల్పనలో దక్షిణాది ముందుంది.. దేశానికి దక్షిణాది ఇచ్చేది ఎక్కువ.. మనకు తిరిగి వచ్చేది తక్కువ..డీలిమిటేషన్ రాజకీయంగా దక్షిణాదిని పరిమితం చేస్తుంది.. బాగా పని చేసిన మనకు శిక్ష వేస్తారా అని సీఎం రేవంత్ కేంద్రాన్ని ప్రశ్నించారు.

# సీట్లు తగ్గితే మన వాయిస్ కూడా తగ్గుతుంది

## డీలిమిటేషన్‌పై చర్చలో తమిళనాడు సీఎం స్టాలిన్




**చెన్నై, మార్చి 22:** జనాభా ఆధారిత పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు చట్టాల రూపకల్పనలో ప్రాతినిధ్యం తగ్గుతుందని తమిళనాడు సిఎం ఎంకె స్టాలిన్ ఆరోపించారు. సొంత దేశంలోనే మనం రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మిగిలిపోతామని అన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనుందన్న విషయమై చర్చించేందుకు డీఎంకే ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం శనివారం ప్రారంభమైంది. ఇందులో తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మాట్లాడారు. డీలిమిటేషన్‌పై ఈ అఖిలపక్ష భేటీ చరిత్రాత్మకంగా నిలిచిపోతుందని స్టాలిన్ అన్నారు. ప్రస్తుతం ఉన్న జనాభా ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన జరగకూడదు. దీన్ని మనమంతా వ్యతిరేకించాలని సూచించారు. పార్లమెంట్‌లో మన ప్రాతినిధ్యం పడిపోతే.. అభిప్రాయాలను వ్యక్తీకరించే బలం తగ్గుతుందని గుర్తించాలని అన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రాలకు వచ్చే నిధుల కోసం మనం పోరాటం చేయాల్సి వస్తుంది. మన సమ్మతితో సంబంధం లేకుండానే చట్టాలు రూపొందుతాయి. ఆ నిర్ణయాలు మన ప్రజలపై ప్రభావం చూపుతాయి. విద్యార్థులు అవకాశాలు కోల్పోవాల్సి వస్తుంది. రైతులకు మద్దతు కొరవడుతుంది. మన సంప్రదాయాలు, వృద్ధి ప్రమాదంలో పడతాయి. సామాజిక న్యాయం దెబ్బతింటుంది. ఈ పరిణామాలన్నింటితో మన సొంత దేశంలోనే మనం రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మిగిలిపోతామని స్టాలిన్ వ్యాఖ్యానించారు. తమ నిరసన పునర్విభజనకు వ్యతిరేకంగా కాదని స్టాలిన్ ఈ సందర్భంగా వెల్లడించారు. న్యాయబద్ధంగా, పారదర్శంగా డీలిమిటేషన్ చేయాలనే తాము డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ.. జనాభా పెరుగుదలను అరికట్టేందుకు కొన్ని దశాబ్దాలుగా పలు దక్షిణాది రాష్ట్రాలు కీలక చర్యలు చేపడుతున్నాయని అన్నారు. ఇందుకోసం అనేక విధానాలు కూడా తీసుకొచ్చాం. కానీ, కొన్ని రాష్ట్రాల్లో మాత్రం జనాభా వృద్ధి విపరీతంగా ఉంది. జనాభా నియంత్రణపై మన చర్యలకు ఎలాంటి రివార్డ్ లభించ లేదు సరికదా.. ఇప్పుడు రాజకీయ ప్రాతినిధ్యం కోల్పోయే ప్రమాదంలో పడ్డామని అన్నారు. ఈ సమావేశంలో తమిళనాడు, ఏపీ, తెలంగాణ, కర్నాటక, కేరళ, పంజాబ్, ఒడిశా రాష్ట్రాలకు సంబంధించిన నేతలంతా హాజరయ్యారు. తెలంగాణ కాంగ్రెస్ నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, బిఆర్ఎస్ తరపున కేటీఆర్, మాజీ ఎంపీ వినోద్, రాజ్యసభ ఎంపీలు పాల్గొన్నారు. ఇక కేరళ నుంచి ముఖ్యమంత్రి విజయన్, పంజాబ్ నుంచి ముఖ్యమంత్రి భగవంత్ మాన్, కర్ణాటక నుంచి డిప్యూటీ సీఎం డీకే.శివకుమార్ హాజరయ్యారు. ఏపీ నుంచి పార్టీల ప్రతినిధులు ఈ సమావేశానికి డుమ్మా కొట్టారు. అలాగే బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కూడా గైర్హాజరయ్యారు.

# ఆన్‌లైన్ మనీ గేమింగ్ సంస్థలపై కేంద్రం కొరడా

## 2400 బ్యాంక్ ఖాతాలు సీజ్ చేసిన డీజీజీఐ

## రూ.126 కోట్లను ఫ్రీజ్ చేసినట్లు వెల్లడి



**న్యూఢిల్లీ:** ఆన్‌లైన్ మనీ గేమింగ్ సంస్థలపై కేంద్రం కొరడా ఝుళిపించింది. అక్రమంగా నిర్వహిస్తోన్న 357 వెబ్‌సైట్లను ఆర్థికశాఖ పరిధిలోని డీజీజీఐ బ్లాక్ చేసింది. ఆ గేమింగ్ సంస్థలకు చెందిన 2400 బ్యాంక్ ఖాతాలు సీజ్ చేసి, రూ. 126 కోట్లను ఫ్రీజ్ చేసింది. అలాగే మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌ల పట్ల అప్రమత్తం ఉండాలని, వాటిని ఎవరూ వాడొద్దని డీజీజీఐ హెచ్చరించింది. సంస్థలను నమోదు చేయకుండా, ఆదాయాలను దాచిపెడుతూ జీఎస్టీ ఎగవేతలకు పాల్పడుతోన్న చట్టవిరుద్ధమైన ఆన్‌లైన్ మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌లపై చర్యలు తీసుకున్నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. ఐటీశాఖ సమన్వయంతో 357 వెబ్‌సైట్‌లను బ్లాక్ చేశామని తెలిపింది. వీటితో పాటు బెట్టింగ్, గ్యాంబ్లింగ్‌కు పాల్పడుతోన్న సుమారు 700 సంస్థలపై నిఘా ఉంచింది. దేశం వెలుపల ఈ తరహా సంస్థలు నడుపుతోన్న పలువురు భారతీయులపై డీజీజీఐ మరో ఆపరేషన్ చేపట్టింది. వారికి చెందిన 166 ఖాతాలను బ్లాక్ చేసింది. అలాగే ముగ్గురిని అదుపులోకి తీసుకుంది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లతో పాటు బాలీవుడ్ సెలబ్రిటీలు, క్రికెటర్లు ఈ సంస్థల ప్రచారంలో పాల్గొంటున్నారని గుర్తించామని తెలియచేసింది. ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ.. వాటికి దూరంగా ఉండాలని హెచ్చరించింది. ఆ ప్లాట్‌ఫామ్‌లు వ్యక్తుల ఆర్థిక భద్రతను దెబ్బతీయవచ్చు. దేశ భద్రతను దెబ్బతీసే కార్యకలాపాలకు అవి పరోక్షంగా మద్దతు ఇచ్చే అవకాశాలు ఉన్నాయని ఆర్థిక శాఖ హెచ్చరించింది.



# నాగపూర్ అల్లర్లపై సమీక్ష

## దాడులకు పాల్పడిన వారి నుంచే నష్టపరిహారం వసూలు


**ముంబై:** మహారాష్ట్రలోని నాగపూర్ లో మార్చి 17న చెలరేగిన అల్లర్లలో పెద్దఎత్తున ఆస్తినష్టం, రాళ్లదాడులు, వాహనాలకు నిప్పుపెట్టిన ఘటనలపై ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ఘాటుగా స్పందించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ సమక్షంలో పోలీసు ఉన్నతాధికారులతో జరిపిన సమావేశానంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, హింసకు కారణమైన వారి నుంచి ఆస్తి నష్టం మొత్తాన్ని వసూలు చేస్తామని చెప్పారు. వారు డబ్బులు చెల్లించని పక్షంలో వారి ఆస్తులను స్వాధీనం చేసుకుని విక్రయిస్తామన్నారు. హింసాకాండ ఘటనల్లో పోలీసులపై దాడికి దిగిన వారిని కఠినంగా శిక్షిస్తామని చెప్పారు. సీసీటీవీ ఫుటేజ్, వీడియో రికార్డులను విశ్లేషించి 104 మంది నిందితులను గుర్తించామని, 92 మందిపై ఇప్పటికే చర్యలు ప్రారంభించామని సీఎం తెలిపారు. వీరిలో 12 మంది మైనర్లు కూడా ఉన్నారని చెప్పారు. 1992 తర్వాత ఇలాంటి ఘటనలేవీ చోటు-చేసుకోలేదనీ, పోలీసులపై దాడికి దిగిన వారినెవ్వరినీ విడిచిపెట్టమని చెప్పారు. అల్లర్లు చెలరేగిన 4-4.5 గంటల్లోనే పోలీసులు పరిస్థితిని అదుపు చేశారని, అయితే డీసీపీ స్థాయి అధికారితో సహా పలువురు పోలీసులు గాయపడ్డారని తెలిపారు. అల్లర్లలో బంగ్లాదేశీయుల హస్తం ఉందా అనే విషయంపై అడిగినప్పుడు, ప్రస్తుతం దీనిపై ఏమీ చెప్పలేమని, దర్యాప్తు కొనసాగుతోందని ఫడ్నవిస్ తెలిపారు. దీని వెనుక ఎవరు ఉన్నా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

# మేకిన్ ఇండియాతో ఊదరగొట్టిన మోడీ

## తయారీ రంగం పూర్తిగా నిర్వీర్యం

## ఎక్స్‌లో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే విమర్శలు

**న్యూఢిల్లీ:** మేక్ ఇన్ ఇండియా పథకం కేవలం పబ్లిసిటీ కోసమేనని మోడీ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. భారత్‌ని ప్రపంచ తయారీ కేంద్రంగా మారుస్తామన్న హామీ బిజెపి ఇప్పటికీ నెరవేర్చలేదని ఆయన ఆరోపించారు. '2014లో భారత్‌ని గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా తయారుచేస్తానని 10 హామీలిచ్చింది. వాటిల్లో బిజెపి ఏవీ నెరవేర్చలేదు. బిజెపి మేక్ ఇన్ ఇండియా అనే స్కీమ్‌ని డెలివరీ కంటే ప్రచారానికే ప్రాధాన్యతనిస్తుందనడానికి ఒక క్లాసిక్ ఉదాహరణ' అని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. మోడీ హయాంలోనే భారత్ తయారీ రంగంలో ఉపాధి, తయారీ వాటా మరింత దిగజారిందని ఖర్గే విమర్శించారు. పిఎస్‌యులు అమ్ముడవుతున్నాయి. ఎంఎస్‌ఎంఇలు ఇబ్బందులెదుర్కొంటున్నాయి. అధికార యంత్రాంగంలో అడ్డంకులు నిత్యకృత్యంగా మారాయి. భారతీయ ఎంటర్‌ప్రెన్యూర్స్ విదేశాలకు వెళ్లి అక్కడ కంపెనీలు ఏర్పాటు- చేస్తున్నారు. దీంతో ఎగుమతులు పతనమవుతున్నాయి అని ఖర్గే ఆరోపించారు. గుర్తించిన 14 ప్రభుత్వ రంగాల్ని ప్రయివేటీకరణ చేసిన తర్వాత 12 రంగాలు ముందుకు సాగడంలో విఫలమైన తర్వాత కూడా.. 1.97 లక్షల కోట్ల విలువైన పిఎల్‌ఐ (పోస్టల్ లైఫ్ ఇన్సురెన్స్)ని ప్రయివేటీ-కరణకే ప్రభుత్వం మొగ్గుచూపుతుందా? దీనికి సంబంధించి ఫేజ్ 1 ముగించిందా? గత 50 ఏళ్లలో లేనంతగా భారత్ ఎగుమతుల వాటా ఇప్పుడెందుకు కనిష్ట స్థాయికి పడిపోయింది? అని ఖర్గే మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. యుపిఎ హయాంలో చరిత్రలో గుర్తుండిపోయే విధంగా భారత్ వేగంగా అభివృద్ధి చెందిదనేది వాస్తవం.



నిజమైన ఆత్మనిర్భర్ భారత్ కాంగ్రెస్ హయాంలోనే ఉందని మోడీ గ్రహించొచ్చు అని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు మీడియా నివేదికలను కూడా పోస్టుకు జత చేశారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
ఆదివారం
23 మార్చి 2025
కరీంనగర్
3

# మందబలంతో ప్రజాస్వామ్యాన్ని నడపలేరు



- డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం వాటిల్లే ప్రమాదం
- కావాలనే కేంద్రం దక్షిణాది రాష్ట్రాలపై తీవ్ర వివక్ష
- మాజీ మంత్రి కేటీఆర్

**ప్రజానావ, హైదరాబాద్:** కేంద్రం ప్రభుత్వం ఎప్పటి నుంచో కక్షపూరిత ధోరణితో దక్షిణాది రాష్ట్రాలపై అవలంబిస్తుందని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. ప్రజాస్వామ్యం మందబలం ఆధారంగా నడవరాదు అని పేర్కొన్నారు. చెన్నైలో జరిగిన దక్షిణ భారతదేశ రాష్ట్రాల పార్టీల సమావేశానికి కేటీఆర్ హాజరై మాట్లాడారు. కేసీఆర్ ఆధ్వర్యంలో 14ఏండ్ల పాటు తెలంగాణ ఉద్యమం నడిపించారని గుర్తు చేశారు. 14 సంవత్సరాల అనంతరం తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చుకున్నామని పేర్కొన్నారు. తమిళనాడు ప్రజలనుంచి అనేక అంశాలు స్ఫూర్తి తీసుకుంటామని తెలిపారు. అస్తిత్వం, హక్కుల కోసం కొట్లాడడంలో తమిళనాడు స్ఫూర్తిని ఛ్చిందన్నారు. ద్రవిడ ఉద్యమం సమైక్య దేశంలో తమ హక్కులు సాధించడానికి రాష్ట్రాలకు ఒక దిక్సూచీ లెక్క పని చేస్తుందన్నారు. డీలిమిటేషన్ వల్ల అనేక నష్టాలు, కేంద్ర ప్రభుత్వ వివక్షపూరిత విధానాలతో దక్షిణాది రాష్ట్రాలకు అనేక నష్టాలు కలుగుతాయని స్పష్టంచేశారు. మనమంతా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నా మని, ప్రజాస్వామ్యం మందబలం ఆధారంగా నడవరాదు అని పేర్కొన్నారు. దేశానికి 36 శాతం జీడీపీలో భాగస్వామ్యం ఉన్న దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతున్నాయని పేర్కొన్నారు. డీలిమిటేషన్ కేవలం పార్లమెంట్ ప్రాతినిధ్యం తగ్గడమే కాదు.. ఆర్థికపరమైన నిధుల కేటాయింపుల్లో తీవ్రమైన నష్టం జరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. మొదటి నుంచి దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతుందన్నారు. ఎన్డీఏ పాలనలో దక్షిణాది రాష్ట్రాలపై వివక్ష మరింత పెరిగిందన్నారు. వివక్షను కొనసాగించేందుకు డీలిమిటేషన్ అంశాన్ని ముందుకు తీసుకొస్తుందన్నారు. బుల్లెట్ రైలు వంటి ప్రాజెక్టులను ఉత్తరాదికే పరిమితం చేయడం ఒక ఉదాహరణ అని.. జనాభా దామాషా ప్రకారం డీలిమిటేషన్ జరిగితేనే దేశ సమాఖ్య స్ఫూర్తికే విఘాతం కలుగుతుంది అని కేటీఆర్ పేర్కొన్నారు.

# బహుజనులు ఉద్యమించాలి

**కొమురవెల్లి మల్లికార్జునస్వామి దర్శించుకున్న ఎమ్మెల్సీ కవిత**



**ప్రజానావ, సిద్దిపేట:** బహుజనుల హక్కుల కోసం దేశవ్యాప్తంగా ఉద్యమించాల్సి అవసరం ఎమ్మెల్సీ కవిత అన్నారు. దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమంలో తెలంగాణ జాగృతి మొదటి వరుసలో ఉంటుంది అని కవిత పేర్కొ న్నారు. కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న అనంతరం ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. బీసీ బిల్లులు ఆమోదం పొందితే మొక్కు చెల్లించుకుంటానని గతంలో ప్రకటన చేశానని. చట్టసభలు బిల్లలు ఆమోదించిన నేపథ్యంలో కొమురవెల్లిలో మొక్కు చెల్లించుకున్నానని తెలిపారు. తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ డిమాండ్‌కు ప్రభుత్వం తలొగ్గి వేర్వేరు బిల్లును పెట్టిందని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లులు ఆమోదం పొందిన రీత్యా ప్రభుత్వం తదుపరి అడుగు వేయాలని డిమాండ్‌చేశారు. చట్టాలను కేంద్రం నుంచి ఆమోదించుకొని అమలు చేసేందుకు ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఆమోదించిన చట్టాలను ఎవరైనా కోర్టుల్లో సవాలు చేస్తే ప్రభుత్వం గట్టిగా కొట్లాడాలి అని కవిత పేర్కొన్నారు. దేశంలో 50 శాతా నికి పైగా రిజర్వేషన్లు కల్పిస్తున్న రాష్ట్రాలు తెలంగాణతో సహా దాదాపు 10 ఉన్నాయన్నారు. ఈడబ్ల్యూస్ రిజర్వేషన్లు అమలైన తర్వాత తెలంగాణలో 54 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయన్న విషయాన్ని ప్రభుత్వం గమనించాలన్నారు. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి తొలిగిపోయిన నేపథ్యంలో కోర్టుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం గట్టిగా వాదించాలని కోరారు. రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాలకు కలిపి ఒకే బిల్లు పెడితే బీసీలకు అన్యాయం జరుగుతుందని తొలి నుంచి వాదిస్తున్నాం అని కవిత తెలిపారు. అసెంబ్లీ అవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్‌చేశారు. సమాజం పరిణితి చెందుతున్నా కొద్ది విస్మరించిన వర్గాలు ఒక్క చోటుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ బిల్లులు అంటే.. ఆ ఒక్క వర్గం లొల్లి కాదు ఇది అందరి లొల్లి అని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. కొమురవెల్లి మలన్నకు ప్రభుత్వం తరఫున కేసీఆర్ 130 ఎకరాల మాన్యం భూమిని అందించాలన్నారు. కేసీఆర్ హయాంలో కనీవినీ ఎరగని రీతిలో అభివృద్ధి జరిగిందని గుర్తుచేశారు. కొమురవెల్లి అభివృద్ధి కోసం బీఆర్ఎస్ హయాంలో చేసిన ఖర్చు రూ 50 కోట్లు.. తెలంగాణ రాష్ట్రానికి వరప్రదాయని అయిన ఒక రిజర్వాయర్‌కు మలన్న సాగర్ అని పేరు పెట్టుకోవడం జరిగింది అని కవిత గుర్తు చేశారు.

## తమ్ముడూ.. నీ లైఫ్ స్టైల్ వేరు..

# నా స్టైల్ వేరు!

**నియోజకవర్గంలో నేను తిరిగినట్లు నువ్వు తిరగలేవు**

**హైదరాబాద్‌లో తిరిగే వారికి వ్యవసాయం ఏమి తెలుసు**

**పాడి కౌశిక్ రెడ్డికి సీతక్క ఘాటు సమాధానం**



**ప్రజానావ, హైదరాబాద్:** అసెంబ్లీ వేదికగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. 'తమ్ముడూ నీ లైఫ్ స్టైల్ వేరు..నా లైఫ్ స్టైల్ వేరు' అని సీతక్క అన్నారు. ములుగు నియోజకవర్గంలో తాను తిరిగినట్లు నువ్వు తిరగలేవు అని చెప్పారు. ప్రజలకు ఎవరు ఎక్కువ అందుబాటులో ఉంటారో తేల్చుకుందామని సవాల్ విసిరారు. సన్నవడ్లకు బోనస్ ఇవ్వడం లేదన్న కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను మంత్రి సీతక్క ఖండించారు. హైదరాబాద్‌లో తిరిగే వాళ్లకు రైతులకు బోనస్ వస్తుందో లేదో తెలుస్తుందా అని ప్రశ్నించారు. రైతులతో సంబంధం లేకుండా హైదరాబాద్‌లో బీఆర్ఎస్ నేతలు తిరుగుతున్నట్లు ఉందని విమర్శించారు. బోనస్ ఇస్తామని చెప్పి రైతులను బీఆర్ఎస్ ప్రభుత్వం బోగస్ చేసిందని ఆరోపించారు. వరి వేస్తే ఉరి అన్నది మాజీ సీఎం కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం సన్నవడ్లకు రూ.1200 కోట్లు బోనస్ ఇచ్చిందని గుర్తుచేశారు. ఇంకా ఎవరికన్నా రాకపోతే అవి కూడా ఇస్తామని స్పష్టం చేశారు. రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నామని ప్రకటించారు. భూమి లేని వాళ్లకే కూలీ భరోసా ఇస్తున్నామని చెప్పారు. కొంత భూమి ఉన్న కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలనే అంశం పరిశీలనలో ఉందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు తమ ఇంటికి రావాలని మంత్రి సీతక్క ఆహ్వానం పలికారు. ప్రభుత్వం వసతి కల్పించిన క్వార్టర్స్‌లోనే తాను నివసిస్తున్నానని స్పష్టం చేశారు. వైఎస్ భవనంలో ఉండటం తాను అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. అది వైఎస్ హయాంలో నిర్మించిన భవనమేనని చెప్పారు. ఆ భవనంలోనే తాను ఉంటు-న్నానని అన్నారు. బీఆర్ఎస్ నేతల్లాగా ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన కోటల్లో తాను నివసించడం లేదని తేల్చిచెప్పారు. తమ ఇంటికి వస్తే అన్ని విషయాలు తెలుస్తాయని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అందరిని భోజనానికి ఆహ్వానిస్తున్నానని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడూ ఆహ్వానించలేదని చెప్పారు. నాది నిరాడంబర జీవితమని ఉద్ఘాటించారు. తన కుమారుడు కూడా హన్మకొండలోనే ఉంటారని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# మళ్లీ అధికారం మనదే!

- ఒంటరిగానే పోటీ చేసి గెలుస్తాం
- ఏపీలో కూటమి వల్లనే బాబు విజయం
- కోరుకంటి చందర్ బృందంతో కేసీఆర్



**ప్రజానావ, గజ్వేల్ :** రాబోయే రోజుల్లో అధికారం మళ్లీ బీఆర్ఎస్‌దే అని పార్టీ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తేల్చిచెప్పారు. రాష్ట్రంలో సింగిల్‌గానే మళ్లీ అధికారంలోకి వస్తామని కేసీఆర్ స్పష్టం చేశారు . 'గోదావరి కన్నీటి గోస' పేరుతో గోదావరి నది నుంచి కొండపోచమ్మ సాగర్ వరకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాదయాత్ర నిర్వహించి.. శనివారం మధ్యాహ్నం ఎర్రవెల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్నారు. వ్యవసాయ క్షేత్రంలో కోరుకంటి చందర్ పాదయాత్ర బృందంతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. బెల్లం ఉన్న దగ్గరకే ఈగలు వస్తాయి. తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారు. పదేళ్లు తెలంగాణలో ఎలాంటి ఇబ్బందులు లేవు. తెలంగాణ ఇప్పుడు సమస్యల వలయంలో చిక్కుకుంది. తెలంగాణ కోసం ఎప్పటి-కై-నా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే. తెలంగాణ హక్కుల కోసం పోరాడాలి. అందరూ ఒక్కో కేసీఆర్‌లా తయారు కావాలి అని కేసీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. కానీ ఒక్క హామీ కూడా నెరవేర్చడం లేదు. మేనిఫెస్టోలో పెట్టనున్న రైతుబంధు, కల్యాణ లక్ష్మీ ఇచ్చిన ఘనత బీఆర్ఎస్‌దే. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి అని కేసీఆర్ సూచించారు. ఏపీలో కూటమి లేకుంటే చంద్రబాబు గెలిచేవాడు కాదు. బలవంతంగా మనల్ని ఆంధ్రాలో కలిపారు. ఈ నేలపై ఎవరు శాశ్వతం కాదు. ఆనాడు మోడీ నా మెడపై కత్తి పెట్టినా.. తెలంగాణ కోసం నేను ఎక్కడ వెనకడుగు వేయలేదు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే. రామగుండం లో గెలిచిన ఎమ్మెల్యే ఓ సన్నాసి. తెలంగాణని ఆనాడు ఇందిరాగాంధీ మోసం చేసింది అని కేసీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. పదేళ్ల పాలనలో ఎలాంటి ఇబ్బందులు లేవని.. ఇప్పుడు రాష్ట్రం సమస్యల వలయంలో చిక్కుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది భారాస మాత్రమేనని పేర్కొన్నారు. అందరూ ఒక్కో కేసీఆర్‌ల తయారు కావాలన్నారు. కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని నేతలకు దిశానిర్దేశం చేశారు.

## స్టాలిన్ మీటింగ్‌లో పాల్గొన్న

# అందరికీ అవినీతి చరిత్ర

**బీజేపీ అధ్యక్షుడి రేసులో నేను లేను : బండిసంజయ్**



**ప్రజానావ, హైదరాబాద్:** స్టాలిన్ మీటింగ్‌లో అందరూ దొంగలేనని కేంద్ర మంత్రి బండిసంజయ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర నూతన బీజేపీ అధ్యక్షుడిగా బండి సంజయ్ అంటూ గత కొద్దిరోజులుగా ప్రచారం జోరుగా సాగుతున్న క్రమంలో 'నేను రాష్ట్ర అధ్యక్ష రేసులో లేను, నాకే రావాలని కోరుకోవడం లేదు' అని తేల్చి చెప్పేశారు. అలాగే సోషల్ మీడియా, మీడియాలో వచ్చే పేర్లపై, ప్రచారం చేసుకునే నేతలపై అధిష్టానం సీరియస్‌గా ఉందని వెల్లడించారు. డీలిమిటేషన్‌పై చెన్నైలో తమిళనాడు సీఎం స్టాలిన్ అధ్యక్షతన జరుగుతున్న దక్షిణాది రాష్ట్రాల సమావేశంపై స్పందించారు. స్టాలిన్ మీటింగ్‌లో ఉన్నది అందరూ దొంగలే అంటూ కామెంట్స్ చేశారు. లిక్కర్ స్కామ్, ల్యాండ్ స్కామ్ ముఠాలు మీటింగ్ పెట్టుకున్నాయని దుయ్యబట్టారు. మీటింగ్‌లో పాల్గొన్న పార్టీలకు అవినీతి చరిత్ర ఉందన్నారు. కేసీఆర్ కుటుంబానికి నోటీస్ ఎందుకు ఇవ్వవు రేవంత్ అని ప్రశ్నించారు. డీలిమిటేషన్ ప్రక్రియ ప్రారంభమే కాలేదని తెలిపారు. తమిళనాడులో డీఎంకే వెయ్యి కోట్ల లిక్కర్ స్కామ్ చేసిందని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో రైతులకు పంట నష్ట పరిహారం ఇవ్వలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ఏర్పడి 15 నెలలు అయినా రైతులను పట్టించుకోవడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

# నెలరోజులైనా మృతుల వెలికితీత ఏదీ

**ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంపై హరీశ్‌రావు వ్యాఖ్య**




**ప్రజానావ, హైదరాబాద్ :** ఎస్ఎల్‌బీసీ సొరంగంలో కార్మికులు చిక్కుకుపోయి నెల రోజులు గడుస్తున్నా వారు ఏమయ్యారో ఇప్పటికీ తెలియని పరిస్థితి నెలకొందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక కార్మికుడి మృతదేహాన్ని వెలికి తీయడం తప్ప మిగిలిన ఏడుగురి జాడ గుర్తించలేకపోయారని విమర్శించారు. పొట్ట కూటి కోసం వచ్చి ప్రమాదంలో చిక్కుకున్న వారిని తలుచుకుంటే గుండె తరుక్కుపోతోందన్నారు. వెలికితీతలో ఎందుకింత జాప్యం జరుగుతోంది. దీనిలో ప్రభుత్వ వైఫల్యం కూడా ఉందని అన్నారు. ఈ ప్రమాదానికి, బాధిత కుటుంబాలు అనుభవిస్తున్న తీవ్ర వేదనకు సీఎం రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలి. సొరంగంలో చిక్కుకుపోయిన మిగతా కార్మికుల పరిస్థితిపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని బాధితులు ప్రశ్నిస్తున్నారు. మంత్రులు చెప్పిన గడువు కూడా తీరింది. కానీ, సహాయక చర్యల్లో చెప్పుకోదగ్గ పురోగతి మాత్రం సాధించలేకపోయారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి సర్కార్ స్పందించాలి. వారి జాడ గుర్తించాలి. నెల రోజులుగా ఎస్ఎల్‌బీసీ వద్ద ప్రభుత్వం చేపట్టిన సహాయక చర్యలపై పూర్తి వివరాలు వెల్లడించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# భారీ వడగళ్ల వర్షంతో జలమయం

**ప్రజానావ, వికారాబాద్ :** వికారాబాద్ నియోజకవర్గ పరిధిలోని మోమిన్‌పేట, నవాబుపేట మండలాల్లో వడగండ్ల వాన కురిసింది. దీనికి తోడు ఈదురు గాలులు వీయడంతో నవపేట మండలం చిట్టిగిద్ద గ్రామ సమీపంలో భారీ వృక్షం నేలకొరిగింది. దీంతో కొద్దిసేపు రాకపోకలు నిలిచిపోయాయి. మరోవైపు సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో వడగండ్ల వర్షం కురిసింది. సాయంత్రం వేళ ఉరుములు, మెరుపులతో మొదలైన వాన గంటసేపు కురిసింది. భారీ వర్షానికి జహీరాబాద్ పట్టణంలోని ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. జహీరాబాద్‌తోపాటు- మునిపల్లి, ఝరాసంగం మండలాల్లోనూ మోస్తారు నుంచి భారీ వర్షం పడింది. మునిపల్లి మండలంలోని బుదేరా, మేళాసంఘం గ్రామాల్లో వడగండ్ల వాన దంచి కొట్టింది.

# దక్షిణాదిలో సీట్లు తగ్గకుండా చూడండి

**ప్రధాని మోడీకి మాజీ సీఎం జగన్ లేఖ**



**ప్రజానావ, అమరావతి :** డీలిమిటేషన్ పై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ లేఖ రాశారు. దక్షిణాది రాష్ట్రాలకు సీట్ల సంఖ్యలో తగ్గింపు లేకుండా చూడాలని లేఖలో ప్రధానిని కోరారు. 2026లో జరిగే డీలిమిటేషన్ పై దక్షిణాది రాష్ట్రాల్లో ఆందోళన ఉంది.. తమ రాష్ట్రాల్లో నియోజకవర్గాలు తగ్గుతాయనే చర్చ ఆందోళన కలిగిస్తోంది.. గత 15 ఏళ్లలో దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా తగ్గింది.. గతంలో కేంద్రం ఇచ్చిన జనాభా నియంత్రణ పిలుపు మేరకు ఈ తగ్గుదల కనిపించింది.. ఇప్పుడు జనాభా లెక్కల ప్రకారం డిలిమినేషన్ చేస్తే దక్షిణాది రాష్ట్రాలకు భాగస్వామ్యం తగ్గుతుంది.. అందుకే జనాభా లెక్కల ప్రకారం ఈ డీలిమిటేషన్ లేకుండా చూడాలి అని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చెప్పుకొచ్చారు. అయితే, పార్లమెంటు-లో తీసుకునే విధాన నిర్ణయాలలో అన్ని రాష్ట్రాలకు సమాన భాగస్వామ్యం కల్పించేలా ఉండాలి అని వైఎస్ జగన్ పేర్కొన్నారు. అందుకే దక్షిణాదిన సీట్ల తగ్గింపు లేకుండా చూడాలని చెప్పారు. ఇక, అప్పుడే జాతీయ విధాన రూపకల్పనలో అన్ని రాష్ట్రాలకు సరైన భాగస్వామ్యం ఉంటుందని తెలిపారు. ఈ కోణంలో ఆలోచించి డీలిమిటేషన్ చేపట్టాలని కోరుకుంటు-న్నాను అని జగన్ లేఖలో వెల్లడించారు.

## సంపాదకీయం





# ఇంధన విధానంపై సమీక్షించాలి!

కరోనా తరవాత సొంత వాహనాల వాడుకం పెరిగింది. బ్యాంకులు సులువుగా రుణాలు ఇవ్వడంతో పాటు, వాహనం అన్నది వ్యక్తిగత అవసరంగా మారడంతో ఇప్పుడు ప్రతి ఒక్కరూ టూవీలర్, ఫోర్ వీలర్లను కొనుగోలు చేస్తున్నారు. ఉన్నంతలో తమ ఖర్చులను తగ్గించి ఇందుకు సాహిస్తున్నారు. ఈ క్రమంలో మధ్యతరగతి వారిపై వాహన, పెట్రో,డీజిల్ ఖర్చులు అదనం అవుతున్నాయి. అదే క్రమంలో రిజిస్ట్రేషన్ ధరలు ఇతరత్రా ఖర్చులు పెరుగుతున్నాయి. నిజానికి ప్రభుత్వం సొంతంగా ఇళ్లు కొనుక్కోవాలనుకునే వారికి, కట్టుకునే వారికి అనుగుణంగా రుణాలు ఇచ్చేలా నిబంధనలు సడలించాలి. వాహనాలు, ఇంటి రుణాలపై వడ్డీలు, రిజిస్ట్రేషన్లు తగ్గించాలి. ఇది ఓరకంగా ప్రోత్సాహకరంగానూ ఉంటుంది. వ్యాపారం అభివృద్ధి చెందుతుంది. అలాగే పెట్రో,డీజిల్ ధరలు కూఆ అందుబాటులోకి రావాలి. పెట్రో ధరలకే ఇవి వాహనాలు అందుబాటులోకి వస్ఆయిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ చేసిన వ్యాఖ్యలు కొంత ఉత్సాహాన్ని ఇచ్చేదే. అయితే దేశీయంగా ఇందన రంగాన్ని ప్రోత్సహించాల్సి ఉంది. సోలార్ పవర్ పెద్ద ఎత్తున అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలి. దీంతో విద్యుత్ ఖర్చులు, ఇంధన ఖర్చులు తగ్గుతాయి. బయోడీజిల్ ఉత్పత్తికి అవసరమైన కానుగ చెట్ల పెంపకం అంటూ దివంతగ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిఎంగా ఉన్న సమయంలో హడావిడి జరిగింది. కానుగ చెట్ల పెంపకానికి ప్రోత్సాహకాలు ఇచ్చారు. అయితే ఆ తరవాత ఏమయ్యిందో ఏమో గానీ దీని ఊసేలేకుండా పోయింది. ప్రత్యామ్నాయ ఇంధన వనరుల గురించి పరిశోధనలు ఏ మేరకు జరుగుతున్నాయో కానీ.. ఇంధన వనరుల కోసం మనం విదేశాలపై ఆధారపడుతున్నాం. లాటిన్ అమెరికా దేశం భారీ పరిమాణంలో చెరకు దిగుబడులను సాధిస్తోంది. ఆ చెరుకు నుంచి నేరుగా బయోడీజిల్‌ను ఉత్పత్తి చేస్తోంది. నేల, నీరు అపారంగా ఉన్న కారణంగా, ఆహార భద్రతపై ఎటువంటి ప్రభావం లేకుండా ఆ సహజ వనరులలో గణనీయమైన భాగాన్ని బయోడీజిల్ ఉత్పత్తికి వినియోగించుకునే వెసులుబాటును పరిశీలించాలి. ఆహారోత్పత్తికి భంగం వాటిల్ల కుండా.. బయోడీజిల్ ఉత్పత్తికి నిరుపయెగంగా ఉన్న భూముల ను వినియోగిస్తే ఫలితం ఉంటంది. బయోడీజిల్ ఉత్పత్తికి చెరుకును మరింతగా ఉత్పత్తి చేయడం వల్ల అధికాదాయం లభిస్తుంది. ఇకపోతే చక్కెర ఉత్పత్తికి వినియోగించుకున్న అనంతరం మిగిలే చెరుకు పిప్పిని విద్యుదుత్పత్తికి వినియోగించు కోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వరి, గోధుమ పంటల సాగుతో కూడా మనకు ఎండుగడ్డి అపారంగా సమకూరుతుంది. దానిని పశుగ్రాసంగా మాత్రమే కాకుండా విద్యుదుత్పత్తికి కూడా బాగా వినియోగించు కోవచ్చు. అలాగే కాగితాల తయారీ మొదలైన ఇతర ప్రయోజ నాలు కూడా ఎండుగడ్డితో సమకూరుతాయి. కనుక వివిధ ఉపయోగాలు ఉన్న కారణంగా ఎండుగడ్డిని ఉత్పత్తి చేసుకోవడమే మనకు అనేక విధాలుగా లాభకరమైన వ్యవహారం. ప్రస్తుత ఇంధన సంక్షోభ సమయంలో మనం పలురకాల ప్రత్యమ్నాయాలను ఆలోచనచేయాలి. సమస్యను అధిగమించేందుకు ఇంధన వినియోగాన్ని మరింతగా తగ్గించే విషయమై ప్రభుత్వం దృష్టిపెట్టాలి. సంపన్నులు, సామాన్యులను అందుకు అనుగుణంగా ప్రోత్సహించాలి. దీంతో పర్యావరణం కూడా పరిరక్షించుకోగలం. మన అవసరాల మేరకు...మనకున్న భూమిని,నీటిని ఉపయోగించు కుని ఉత్పత్తులు పెంచుకోకుంటే భవిష్యత్‌లో ఇంతకన్నా దుర్భర పరిస్థితులను ఎదుర్కోవాల్సి రావచ్చు. బయోడీజిల్ ఉత్పత్తికి భారీ పరిమాణంలో నీరు అవసర మవుతుందన్న వాదనా ఉంది. ఒక హెక్టారు భూమిలో చెరకుసాగుకు, గోధుమసాగు కంటే 20రెట్లు అధికంగా నీరు అవసరమవుతుంది. మరి మన జలవనరులు ఇప్పటికే బాగా తగ్గిపోతున్నాయి. ముఖ్యంగా దేశవ్యాప్తంగా భూగర్భ జలాలు ఏయేటి కాయేడు తగ్గిపోతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో చెరుకు సాగుకు మరింతగా భూగర్భ జలాలలను వాడు కుంటే భూగర్భ జలమట్టం మరింతగా పడిపోతుందన్న వాదనా ఉంది. ఈ పరిస్థితి తప్పకుండా మన ఆహార భద్రతకు ముప్పుగా పరిణమిస్తుందని కొందరు హెచ్చరిస్తున్నారు. జీవ ఇంధనాలను ప్రోత్సహించడం అవసరమన్న ఆలోచనచేయడం లేదు. ఇక తాజా పరిస్థితులను పరిశీలిస్తే ఉక్రెయిన్‌లో యుద్ధం ఇంధన చమురు ధర పెరుగుదలకు దారితీసింది. యుద్ధం కొనసాగిన పక్షంలో చమురు ధరలు మరింతగా పెరిగే ప్రమాదం ఎంతైనా ఉంది. తాజాగా పెరిగిన ధరల తీరు చూస్తుంటే ఈ ధరల మోత ఇక ముందు కూడా ఆగదని స్పష్టం అవుతోంది. ప్రత్యామ్నాయ మార్గాలలో ఇంధన భద్రతను సమకూర్చుకోవల్సిన అగత్యాన్ని హెచ్చరిస్తోంది. ఈ పరిణామాల క్రమంలో దేశంలోని పాలకులు ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై దృష్టి సారించాలి. మూడు ప్రధాన ఇంధన వనరులు చమురు, బొగ్గు, యురేనియం దిగుమతులపై మన ఆర్థిక వ్యవస్థ ఆధారపడి ఉంది. జీవ ఇంధనాలను ప్రోత్సహించడం ఒక ప్రత్యామ్నాయ మార్గమని పలువురు సూచిస్తున్నారు. చెరుకు నుంచి, సారహీన నేలల్లో పెరిగే జట్రోఫా మొక్కల విత్తనాల నుంచి జీవ ఇంధనాలను ఉత్పత్తి చేసుకోవచ్చని కూడా అంటున్నారు. సారహీన అంటే చౌడు నేలలను ఉపయోగించు కోవడం ద్వారా జీవ ఇంధనాల ఉత్పత్తిని ఇతోధికంగా పెంచుకోవడం సాధ్యమవుతుంది. అలాగే సోలార్ పవర్‌పై మరింత విస్తృతంగా పరిశోధనలు జరగగాలి. విద్యుత్ ఉత్పత్తిని పెంచుకుని, వాహనాలకు విద్యుత్ వాడకాన్ని ఉపయోగించేలా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి. దేశ శ్రేయస్సు దృష్ట్యా మాత్రమే బయోడీజిల్ మొదలైన జీవ ఇంధనాలను ప్రోత్సహించాలి. అందుకు అవసరమైన పరిశోధనలు జరగాలి. దీని ఉత్పత్తికి ప్రాధాన్యం ఇవ్వాలి.

# హైదరాబాద్ మెట్రో బెట్టింగ్ యాప్ ప్రమోషన్ సంగతేంటి?

- అలాంటి వారు చేస్తే..మేమంతా నమ్ముతాం కదా
- అయినా బెట్టింగ్ యాప్‌లో పాల్గొనడం తప్పే
- తప్పు తెలుసుకుని యాడ్ డబ్బులు కూడా ఇచ్చేశా
- అనన్య నాగళ్ల వెల్లడి






**ప్రజానావ, హైదరాబాద్:** బెట్టింగ్ యాప్ వివాదం రెండు తెలుగు రాష్ట్రాలను కుదిపేస్తున్న క్రమంలో..ఈ విషయంలో తెలంగాణ పోలీసులు పలువురిపై కేసు నమోదు చేశారు. ఇందులో నటులు రానా దగ్గుబాటితో పాటు- ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండ అనన్య నాగళ్ల, సిరి హనుమంతు, శ్రీముఖి, శోభా శెట్టి తదితర నటు-లపై కేసు నమోదు చేశారు. బెట్టింగ్ యాప్‌లు చట్టవిరుద్ధంగా నడుస్తుండటంతో వీటిని ప్రమోట్ చేయడం వల్ల సామాన్య ప్రజలు మోసపోతున్నారని పోలీసులు పేర్కొన్నారు. ఈ యాప్‌లలో పాల్గొనడం వల్ల ఆర్థిక నష్టంతో పాటు మానసిక ఒత్తిడి, కుటుంబ సమస్యలు తలెత్తుతాయని హెచ్చరిస్తున్నారు. కాగా ప్రస్తుతం ఈ కేసుకు సంబంధించి విచారణ కొనసాగుతోంది. ఇదిలావుంటే బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు సినీ ప్రముఖులపై నెటిజన్లు దుమ్మెత్తిపోస్తున్నారు. నటి అనన్య నాగళ్లను బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు సోషల్ మీడియాలో తిట్టడం మొదలుపెట్టారు. అయితే తనపై వస్తున్న విమర్శలపై స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది అనన్య. బెట్టింగ్ యాప్స్ ప్రభుత్వమే ప్రమోట్ చేస్తుంటే మాకేలా తెలుస్తుంది అంటూ ప్రశ్నించింది. ఈ సందర్భంగా హైదరాబాద్ మెట్రో ప్రమోట్ చేస్తున్న వన్ ఎక్స్ బెట్టింగ్ యాప్ ఫొటోను పంచుకుంది. ప్రభుత్వానికి చెందిన సంస్థ హైదరాబాద్ మెట్రో బెట్టింగ్ యాప్‌ను ప్రమోట్ చేస్తుంటే అవి చట్టవిరుద్ధంగా ప్రమోట్ చేయబడుతున్నాయని మనం ఎలా తెలుసుకోవాలి అంటూ అనన్య ఇన్‌స్టాలో రాసుకోచ్చింది.మరోవైపు తాను బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు క్షమాపణలు తెలిపింది అనన్య. 'దయచేసి నన్ను క్షమించండి. నేను తెలిసి తప్పు చేయలేదు. అందరూ టాప్ సెలబ్రిటీలు చేస్తున్నారు కాబట్టి తప్పు కాదని అనుకున్నాను. ఇప్పటినుంచి చాలా జాగ్రత్తగా బాధ్యతగా ఉంటాను. మళ్లీ ఇలాంటి పొరపాటు జరగకుండా చూస్తాను. అప్పట్లో ఆలోచన లేకుండా, అవగాహన లేని స్థితిలో ఈ పని చేశాను. ఒక వీడియో స్టోరీ పోస్ట్ చేసినందుకు వాళ్లు రూ.1,20,000 చెల్లించారు. అప్పుడు నేను దాన్ని కేవలం గేమింగ్ యాప్‌గా, ఒక సాధారణ యాడ్‌గా మాత్రమే చూశాను. కానీ అది బెట్టింగ్ యాప్ అని, దీని వెనుక ఇన్ని సమస్యలు ఉంటాయని అప్పట్లో గ్రహించలేకపోయాను. తర్వాత వాళ్లు ఇచ్చిన డబ్బును కూడా వెనక్కి ఇచ్చేశాను అంటూ అనన్య చెప్పుకోచ్చింది.

# మెట్రోరైల్ సమయం పొడిగింపు

## ఐపీఎల్ మ్యాచ్‌ల సందర్భంగా నిర్ణయం



**ప్రజానావ, హైదరాబాద్:** హైదరాబాద్ మెట్రో రైలులో ప్రయాణించే పాసింజర్స్‌కు సమయాన్ని పొడిగిస్తూ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు లాస్ట్ మెట్రో రైలు నైట్ 11 గంటలకు బయలుదేరి 12 గంటలకు గమ్యస్థానానికి రీచ్ అవుతుంది. ఇకపై చివరి మెట్రో రైలు 12 గంటల 15 నిమిషాలకు బయలుదేరి 1:10 నిమిషాలకు గమ్యం చేరుకోనుంది. అయితే ఇక్కడో ట్విస్ట్ ఉంది. నాగోల్, ఉప్పల్ స్టేడియం, ఎన్‌జీఆర్ఐ స్టేషన్‌లలో మాత్రమే ఈ సదుపాయం అందుబాటులో ఉంటుంది. దీంతో ఉప్పల్ స్టేడియంలో జరిగే ఐపీఎల్ మ్యాచులు వీక్షించేవారికి.. ఆ మార్గాల గుండా ప్రయాణించేవారికి ఈ సౌకర్యం ఉపయోగకరం. మార్చి 22న నుంచి - 2025 సీజన్ స్టార్ట్ అవుతున్న క్రమంలో మెట్రో ఈ సౌకర్యాన్ని కల్పించింది. మార్చి 22 నుంచి ఈ ఐపీఎల్ సీజన్ ముగిసేవరకు ఆ స్టేషన్స్ గుండా లాస్ట్ ట్రైన్స్.. రాత్రి 12.15 గంటలకు స్టార్ట్ అయ్యి.. 1.10 గంటలకు గమ్యస్థానాలకు చేరుకుంటాయని మెట్రో యాజమాన్యం వెల్లడించింది. భారత్‌లో బిగ్ క్రికెట్ ఫెస్టివల్ "ఐపీఎల్-2025" మార్చి 22 నుంచే స్టార్ట్ అవుతోంది. ఫస్ట్ మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ జట్లు తలపడుతున్నాయి. తెలంగాణలోని ఐపీఎల్ అభిమానులకు ఈసారి మాములు బోనాంజా కాదు.. ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ స్టేడియం ఈ సీజన్‌లో మొత్తం 9 మ్యాచ్‌లకు ఆతిథ్యమిస్తోంది. హైదరాబాద్‌లో జరగనున్న 9 మ్యాచుల్లో 7 లీగ్ మ్యాచ్‌లు కాగా.. ప్లేఆఫ్స్ మ్యాచ్‌లు 2 ఉన్నాయి. ఉప్పల్‌లో ఈ ఆదివారం జరిగే తొలి మ్యాచ్‌లో హోమ్ టీమ్ సన్‌రైజర్స్.. రాజస్థాన్ రాయల్స్‌తో తలపడుతుంది. తొలి మ్యాచ్ మధ్యాహ్నం ప్రారంభమవుతుండగా.. హైదరాబాద్‌లో జరిగే మిగిలిన మ్యాచ్‌లన్నీ రాత్రి 7.30 గంటలకు స్టార్టవుతాయి. ఉప్పల్ వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్ మార్చి 27న లక్నో, ఏప్రిల్ 6న గుజరాత్, ఏప్రిల్ 12న పంజాబ్, ఏప్రిల్ 23న ముంబై, మే 5న ఢిల్లీ, మే 10న కోల్‌కతా టీమ్స్‌తో తలపడుతుంది. ఇక మే 20న క్వాలిఫయర్-1, మే 21న ఎలిమినేటర్ మ్యాచ్‌లు ఉప్పల్‌లో జరుగుతాయి.

# జవాబుదారీతనం లేని ఎయిర్ ఇండియా

## విమానాల ఆలస్యంపై సుప్రియా సూలే అసహనం



**ముంబై:** ఎయిర్ ఇండియా విమానంపై ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే అసహనం వ్యక్తంచేశారు. తాను ప్రయాణించాల్సిన విమానం కోసం గంటకు పైగా వేచి చూడాల్సి వచ్చిందని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా విమానయాన సంస్థలు జవాబుదారీతనంతో వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర పౌర విమానయాన శాఖను కోరారు. ఈమే-రకు ఆమె ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. ఎయిర్ ఇండియా విమానాలు నిరంతరం ఆలస్యం అవుతున్నాయి. మేము ప్రీమియం ఛార్జీలు చెల్లిస్తాం. అయినప్పటికీ విమానాలు సమయానికి చేరుకోవు. దీని కారణంగా పిల్లలు, వృద్ధులతో సహా అనేకమంది ఇబ్బందులు పడుతున్నారు. నేను ఎయిర్‌ఇండియా సంస్థకు చెందిన విమానంలో ప్రయాణించా. దీనికోసం గంట 19 నిమిషాలు వేచి చూడాల్సి వచ్చింది. ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేసే ఇలాంటి ఆలస్యాలు ఆమోదయోగ్యం కావు. విమానయాన సంస్థలకు కఠినమైన నిబంధనలు విధించాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుని ఈసందర్భంగా కోరుతున్నా. ఇలాంటి జాప్యాలు పునరావృతం కాకుండా ఆయా సంస్థలు బాధ్యతగా వ్యవహరించాలి. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలి' అని ఆమె రాసుకొచ్చారు. ఇక, ఈ పోస్టుపై ఎయిర్ ఇండియా సంస్థ స్పందించింది. తమ చేతుల్లో లేని పలు సమస్యల వల్ల విమానాలు ఆలస్యం అవుతున్నాయని తెలిపింది. మీరు ప్రయాణించే విమానానికి అలాంటి సమస్యే ఎదురైనట్లు వెల్లడించింది. ఇలాంటి సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని ఎక్స్ వేదికగా పేర్కొంది.

# సైకో వీరంగం..

## రోడ్డుపై వెళ్లేవారిపై దాడి

### పలువురికి గాయాలు



**ప్రజానావ, హైదరాబాద్:** రోడ్డుమీదపోయే వారిపై ఇష్టమొచ్చిన విధంగా ఓ సైకో దాడి చేసిన సంఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. ఐటీ కారిడార్ సూర్య ఆస్పత్రి వద్దకు ఓ సైకో చేరుకున్నాడు. కాసేపు రోడ్డుపక్కన సైలెంట్‌గా కూర్చున నిందితుడు ఒక్కసారిగా రోడ్డుపైకి దూకేశాడు. పార్క్ చేసి ఉంచిన కార్లను రాళ్లు, కర్రలతో ధ్వంసం చేశాడు. రోడ్డుపై వెళ్తున్న ప్రతి వారిపైనా ఏకంగా కత్తితో దాడి చేశాడు. సైకో దాడిలో పలువురికి తీవ్రగాయాలు అయ్యాయి. దీంతో స్థానికులు వారిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. అయితే పెద్దఎత్తున చేరుకున్న యువకులంతా అతన్ని పట్టుకునే ప్రయత్నం చేశారు. ఎంతకీ లొంగని సైకో వారికే చుక్కలు చూపించాడు. వెంటపడి మరీ యువకులను కత్తితో రక్తమ్నెచ్చేలా గాయపరిచాడు. ఎట్టకేలకు పట్టుకున్న స్థానికులు సైకోను చితకబాదారు. తాళ్లతో కట్టేసి పిడిగుద్దులు కురిపించాడు. దీంతో నిందితుడు స్పృహతప్పి పడిపోగా.. వెంటనే సమాచారాన్ని పోచారం సీఐ రాజు వర్మకు అందించారు. హుటాహుటిన అక్కడికి చేరుకున్న సీఐ నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఇద్దరు వ్యాపారులను మోసం చేసిన కేటుగాడు

## అమెరికా డాలర్లు, గోల్డ్‌తో పరారీ



**ప్రజానావ, హైదరాబాద్ :** ఇద్దరు వ్యాపారుల దృష్టి మరల్చిన కేటుగాడు ఏకంగా అర కిలో బంగారం, 18 వేల అమెరికన్ (యూఎస్) డాలర్లు ఎత్తుకెళ్లాడు. ఘటనపై కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. హైదరాబాద్ నార్సింగి ప్రాంతానికి చెందిన చంద్రశేఖర్ ఆన్‌లైన్‌లో గోల్డ్ బిజినెస్ వ్యాపారం చేస్తుంటారు. నల్లగండ్లకు చెందిన రఫీ మనీ ఎక్స్ఛేంజ్ వ్యాపారం చేస్తుంటారు. అయితే వారిద్దరికీ స్టీఫెన్ అనే పేరుతో ఓ వ్యక్తి శుక్రవారం ఫోన్ చేశాడు. బంగారం, అమెరికన్ డాలర్లు కొంటానని చెప్పాడు. గచ్చిబౌలి సెంట్రో మాల్‌లో కలుద్దామని వారిని అక్కడికి రప్పించాడు. బాధితులను మాల్ లోపల ఓ రూమ్‌కి తీసుకెళ్లాడు కేటుగాడు. అనంతరం వారి నుంచి గోల్డ్ బిస్కట్లు, డాలర్లు తీసుకున్నాడు. వారిద్దరినీ అక్కడే ఉండమని, తాను వెళ్లి ఒక్క నిమిషంలో నగదు తెస్తానని చెప్పాడు. స్టీఫెన్ మాటలు నమ్మిన బాధితులిద్దరూ అక్కడే కూర్చుండిపోయారు. ఎంతకీ రాకపోవడంతో మాల్ మొత్తం వెతికారు. అయినా స్టీఫెన్ జాడ మాత్రం తెలియలేదు. దీంతో మోసపోయామని గుర్తించిన చంద్రశేఖర్, రఫీ.. గచ్చిబౌలి పోలీసులను ఆశ్రయించారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు బాధితులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. నాలుగు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి స్టీఫెన్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అయితే నిందితుడి వివరాలను పోలీసులు ఆరా తీస్తున్నారు. సీసీ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా అతను ఎవరనే విషయాలను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. స్టీఫెన్ పాత నేరస్థుడా లేదా కొత్తగా మోసాలు మ్నెదలుపెట్టాడా? అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు.

# జయంతి వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**ప్రజానావ, సిరిసిల్ల:** జిల్లాలో భారత రత్న అవార్డు గ్రహీతలు జగ్జీవన్ రామ్ జయంతి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వంటి మహనీయుల జయంతి వేడుకలు నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మహనీయుల జయంతి వేడుకలు నిర్వహణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాలతో ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్ రామ్ జయంతి, ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కట్టుదిట్టంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను అధికారులు ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని అన్నారు. జిల్లా కేంద్రంలో మహనీయుల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. వేడుకలకు అన్నివర్గాల ప్రజలను ఆహ్వానించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం నుంచి వేడుకలకు సంపూర్ణ ఏర్పాట్లు చేస్తామని అన్నారు. గ్రామ పంచాయతీ నిధుల నుంచి గ్రామాలలో ఉన్న అంబేద్కర్ విగ్రహాల వద్ద అలంకరణ, పూలమాల వేయడం వంటి పనులు చేయాలని కలెక్టర్ సూచించారు. వేములవాడలో కాంస్య అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం 16 లక్షల నిధులు మంజూరు చేసి టెండర్లు పిలిచామని కలెక్టర్ తెలిపారు. అంబేద్కర్ జయంతి, జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల కార్యక్రమాల వివరాలతో కూడిన పోస్టర్లు తయారు చేయాలని కలెక్టర్ అన్నారు. అంబేద్కర్ జయంతి, జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల సందర్భంగా సాధారణ ప్రజల రవాణా కు ఎటువంటి ఇబ్బందులు కాకుండా రోడ్ బ్లాక్ జరగాలని, ప్రజలకు వాహనదారులకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డీఎస్పీ చంద్ర శేఖర్ రెడ్డి, ఇన్‌చార్జి ఎస్సీ వెల్ఫేర్ అధికారి రాజా మనోహర్, ఈడీఎస్సీ కార్పొరేషన్ స్వప్న, ఏఎస్ డబ్ల్యూఓ విజయలక్ష్మి, వివిధ ఎస్సీ, ఎస్టీ కుల సంఘాల నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పరీక్ష కేంద్రాల తనిఖీ

**ప్రజానావ, సిరిసిల్ల:** సిరిసిల్ల పట్టణంలోని పదవ తరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కృష్ణవేణి టాలెంట్ పాఠశాల, సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లోని పరీక్షా కేంద్రాల్లోని అన్ని గదులను సందర్శించి, పరీక్షలు జరుగుతున్న సరళిని పరిశీలించారు. ఎంత మంది హాజరు.. గైర్హాజరు అయ్యారు అనే వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రం లోపలికి అనుమతించవద్దని అన్నారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.

# బేస్‌బాల్ క్రీడాకారుడికి చేయూత



**ప్రజానావ, బెజ్జూర్ :** మండల కేంద్రానికి చెందిన కావేడే విలాస్ చంద్రకళ కూతురు కే అనూష జాతీయస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపిక కగా, కేజీబీవీ పీఈటీ, ఐసీఐ కొమురంభీమ్ ఇంపాక్ట్ క్లబ్ ప్రెసిడెంట్ కుడ్మెత్త చెంచులక్ష్మి సభ్యులతో క్రీడాకారునికి యూనిఫాం, ఇతర ఆట వస్తువులతోపాటు రూ. 5వేలు అందించారు. ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి బేస్‌బాల్‌లో బెజ్జూరు మండలానికి చెందిన కే అనుష ప్రతిభ కనబరచడంతో జాతీయస్థాయిలో ఈ నెల 30న ఒడిస్సాలో జరిగే జాతీయ పోటీలకు ఎంపికైనట్లుగా కుటుంబ సభ్యులు తెలిపారు. మారుమూల మండలం నుండి తోటమాలి సామాజిక వర్గ నిరుపేద విద్యార్థిని జేసుబాల్ పోటీలో జాతీయ స్థాయికి ఎంపిక కావడం అభినందనీయమని మాజీ ఎంపీటీసీ పర్వీన్ సుల్తానా పెళ్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆత్రం హరీష్, మడావి విష్ణువర్ధన్, మడవి లక్ష్మి, నేరంగి పద్మ, కామెర శృతి, కామెర మౌనిక, కొమురం దుర్గా, సడమెక సుజాత, కవిత,రాజేశ్వరి, జానాబాయి తదితరులు ఉన్నారు.



# కోనరావుపేటలో గౌతమీపుత్ర శాతకర్ణి జయంతి

**ప్రజానావ, కోనరావుపేట:** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలో శాలివాన కుమ్మరి సంఘం అధ్యక్షుడు వంగపల్లి పరశురాములు ఆధ్వర్యంలో శాలివాహన చక్రవర్తి అయిన గౌతమీపుత్ర శాతకర్ణి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖండ భారతావనిని ఒక్కటిగా చేసి పరిపాలించిన వాడు, తల్లి పేరును తన పేరుకు ముందు చేర్చుకుని గౌతమిపుత్ర శాతకర్ణిగా పేరుగాంచిన ప్రథమాంధ్ర పాలకుడు, నవీన శక సృష్టికారుడు, శాలివాహన వంశ మూల పురుషుడైన ప్రపంచాన్ని ఏలిన యుగ పురుషుడు శాలివాహన చక్రవర్తి కుమ్మర కులస్తుడు కావడం గర్వకారణం అని కొనియాడారు. శాలివాహన చక్రవర్తి మహరాజ్ జయంతి సందర్భంగా ఆయన జయంతి రాజకీయాలకతీతంగా ఘనంగా జరుపుకోని ఐక్యతను చాటటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, శాలివాహన కుమ్మరి సంఘం మండల గ్రామ కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన ఎస్పీ



**ప్రజానావ, సిరిసిల్ల:** పదో తరగతి పరీక్షా కేంద్రాలను శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేశ్ బి. గితే పరిశీలించారు. సిరిసిల్ల పట్టణంలోని కుసుమరామయ్య, జెడ్పీహెచ్‌ఎస్ గీతానగర్‌తో పాటు పలు కేంద్రాలను సందర్శించి, పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. అనంతరం కేంద్రాల వద్ద బందోబస్తు విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పరీక్షల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 35 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు 163 బీఎన్‌ఎస్‌ఎస్-2023 అమలులో ఉంటుందన్నారు. పరీక్షలు జరిగే సమయంలో సిబ్బంది, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్షా కేంద్రాలకు పేపరు వచ్చేటప్పుడు తీసుకొని వెళ్లేటప్పుడు తప్పకుండా ఎస్కార్ట్ ఉండాలని సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో కేంద్రాల పరిసర ప్రాంతాల్లో అధికారులు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎస్పీ వెంట సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిరిసిల్ల పట్టణ ఇన్‌స్పెక్టర్ కృష్ణ, సిబ్బంది ఉన్నారు.

# డ్రంకెన్ డ్రైవ్‌లో 50 మందికి జరిమానా

## 41 మందికి జైలు, జరిమానా

**ప్రజానావ, వేములవాడ:** మద్యం తాగి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదని వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్ హెచ్చరించారు. పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్పీ ఆదేశాల మేరకు 14 రోజులుగా నిర్వహిస్తున్న డ్రంకెన్ డ్రైవ్‌లో 91మంది పట్టుబడినట్లు పేర్కొన్నారు. వీరిని శనివారం కోర్టులో ప్రవేశపెట్టగా 50 మందికి జరిమానా, 41మందికి జైలు, జరిమానా విధిస్తూ జేఎఫ్‌సీఎం మేజిస్ట్రేట్ జ్యోతిర్మయి తీర్పు వెల్లడించినట్లు సీఐ తెలిపారు. అంతకుముందు పట్టుబడిన వారికి పట్టణ పోలీస్ స్టేషన్ లో ట్రాఫిక్ ఎస్ఐ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతిరోజూ డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యంతాగి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. డ్రంకెన్



డ్రైవ్‌లో పట్టుబడితే భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాల సమయంలో ఇబ్బందులు ఉంటాయన్నారు. ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘించిన వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ పేర్కొన్నారు.

# నిరుద్యోగులకు ప్రభుత్వం శుభవార్త

- రెవెన్యూ శాఖలో కొత్తగా గ్రామ పాలన అధికారుల పోస్టులు
- ఉత్తర్వులు జారీ చేసిన ఆర్థిక శాఖ
- నూతన గ్రామ రెవెన్యూ అధికారుల వ్యవస్థకు జీపీఓగా నామకరణం

**ప్రజానావ, ఖైరతాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ నిరుద్యోగులకు శుభవార్త చెప్పింది. రెవెన్యూ శాఖలో కొత్తగా గ్రామ పాలన అధికారుల (జీపీఓ) పోస్టులు మంజూరు చేస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. నూతన గ్రామ రెవెన్యూ అధికారుల వ్యవస్థకు జీపీఓగా నామకరణం చేసింది. మొత్తం 10,924 పోస్టులను మంజూరు చేసింది. మాజీ వీఆర్వోలు, మాజీ వీఆర్ఏల నుంచి ఆప్షన్లు తీసుకుని వీటి నియామకాలు చేపట్టనున్నారు. ఇక, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల టైంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తోంది. ఆరు హామీల్లో భాగంగా ఇప్పటికే కొన్ని పథకాలను అమలు చేసింది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు అండగా నిలవడానికి ప్రభుత్వం కొద్దిరోజుల క్రితమే రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన 5 లక్షల మందికి ఏకంగా 6 వేల కోట్ల రాయితీ రుణాలు మంజూరు చేయనుంది. ఈ పథకం ద్వారా 5 లక్షల మంది నిరుద్యోగ యువత లబ్ధి పొందనున్నారు. ఈ పథకంలో భాగంగా ఒక్కో లబ్దిదారుడికి 4 లక్షల వరకు రుణం మంజూరు చేయనున్నారు. తీసుకునే లోన్ అమౌంట్ బట్టి రాయితీ 60 నుంచి 80 శాతం వరకు వస్తుంది. ఏప్రిల్ 5వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఏప్రిల్ 6వ తేదీనుంచి మే 31 వరకు దరఖాస్తుల పరిశీలన ఉంటుంది. జూన్ 2వ తేదీన రాయితీ రుణాలు మంజూరు చేస్తారు.

# బీఆర్ఎస్ నాయకుడి మరణం తీరని లోటు

**ప్రజానావ, ఖానాపూర్:** ఉట్నూర్ మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జాడి లక్ష్మీపతి అనారోగ్యంతో మరణించడం చాలా బాధాకరమని ఖానాపూర్ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ అన్నారు. ఉద్యమంతో పాటు పార్టీ కార్యక్రమంలో వారు చురుకుగా పాల్గొనే వారని, వారు లేని లోటు పూడ్చలేనిదన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ, వారి మృతి పట్ల తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. క్లిష్ట సమయంలో వారి కుటుంబసభ్యులకు భగవంతుడు ధైర్యం ఇవ్వాలని, బీఆర్ఎస్ తరపున వారి కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు.



# చేతుల పరిశుభ్రతపై అవగాహన

**ప్రజానావ, తాండూర్:** అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే పిల్లలకు నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నామని సూపర్‌వైజర్ రమాదేవి అన్నారు .శనివారం మాదారం సెక్టర్ పరిధిలోని అంగన్‌వాడీ 7 కేంద్రంలో నిర్వహించిన చేతుల పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా పిల్లలకు గర్భిణీలకు అవగాహన కల్పించారు. మనం భోజనం చేసే ముందు చేసిన తర్వాత విధి నిర్వహణలో ఏ పని చేసి కార్యక్రమం ముగించుకున్న తర్వాత తప్పకుండా చేతులను పరిశుభ్రం చేసుకోవాలన్నారు. తద్వారా ఎలాంటి వ్యాధులు మనకు రాకుండా జాగ్రత్త పడినవారమవుతామని తెలిపారు. చిన్నపిల్లలను అంగన్వాడీ కేంద్రానికి వచ్చే విధంగా మనం కూడా ప్రోత్సహించాలన్నారు. అలాగే గర్భిణుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వారికి కావలసిన పోషక ఆహారం అందించాలని, వారిపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. ఆమె వెంట అంగన్‌వాడీ టీచర్ సత్యవతి, పిల్లలు, పోషకులు తదితరులు పాల్గొన్నారు.



# అసైన్డ్ భూమి స్వాధీనం

**ప్రజానావ, తాండూర్:** తాండూర్ మండలం అచ్చలాపూర్ గ్రామ శివారులో వివాదంలో ఉన్న మూడెకరాల అసైన్డ్ భూమిని శనివారం తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్ ఆధ్వర్యంలో స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. తాండూర్ మండలం అచ్చలాపూర్ గ్రామ శివారులో కేశెట్టి మల్లమ్మ పేరిట ప్రభుత్వం పట్టా ఇచ్చింది. ఆ స్థలం తమదని రత్నం తార ప్రజావాణిలో దరఖాస్తు చేసింది. ఇరువురు మొఖపై గొడవ పడుతూ శాంతిభద్రతల సమస్యను సృష్టిస్తున్నారు. ఈ విషయంలో శనివారం తహసీల్దార్ తాండూర్, ఎస్సై తాండూర్ ఆధ్వర్యంలో మండల టీమ్ సర్వే నెంబర్ 1295 ఎ: 3గుంటల మొఖపై వెళ్లి పరిశీలన చేయగా, ఆ స్థలం ప్రభుత్వ అసైన్డ్ అయినందున ఆ స్థలం ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకున్నారు. తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు ఎవరుకూడా ఆ స్థలంలో వెళ్లవద్దని ఇరు వర్గాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్, ఆర్ఐ ఏజాజుద్దీన్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# చొప్పదండిలో వృద్ధుడు అదృశ్యం



**ప్రజానావ, చొప్పదండి:** కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణానికి చెందిన చీకట్ల కొంరయ్య (70) ఈ నెల 20 నుంచి కనిపించట్లేదని ఆయన కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నెల20 న బంధువుల ఇంటివద్ద శుభకార్యం నిమిత్తం తమ తండ్రి వెళ్లారని కొడుకు రాజేశ్ ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం ఇంటికి తిరిగిరాలేదని, తమ బంధువుల ఇళ్లలో వెతికినా దొరకలేదని తెలిపారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదుచేశాడు. కొంరయ్య ఆచూకీ తెలిస్తే 8712670766 9666420769 నంబర్లకు సమాచారం ఇవ్వాలని చొప్పదండి పోలీసులు కోరారు.

# చేపల పెంపకంతో అదనపు ఆదాయం

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ప్రజానావ, రెబ్బెన :** చేపల పెంపకం ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు మరింత అదనపు ఆదాయాన్ని పొందవచ్చని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం జిల్లాలోని రెబ్బెన మండలం లైన్ గూడ గ్రామంలో ఇందిరమ్మ మహిళా శక్తి పథకం కింద ఏర్పాటుచేసిన చేపల పెంపకం కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా అనేక అంశాలలో మహిళ స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు చేయూతనిస్తుందని తెలిపారు. ఈ క్రమంలో ఇందిరమ్మ మహిళా శక్తి పథకంలో భాగంగా స్వయం సహాయక సంఘాల సభ్యులు చేపల పెంపకం ద్వారా మరింత ఆదాయాన్ని పొందవచ్చని, సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయవచ్చని తెలిపారు. మొట్టమొదట రెబ్బెన మండలంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని, ఈ కేంద్రాన్ని ఆదర్శంగా తీసుకొని జిల్లాలోని మిగతా మండలాలలో ఇలాంటి చేపల పెంపకం కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో మహిళా సంఘాలచే పుట్టగొడుగులు పెంపకం కొరకు ఆసక్తి ఉన్న మహిళా సంఘాల సభ్యులకు హైదరాబాద్ లో శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. మహిళా సంఘాలు వ్యాపారాలు చేయడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెంది ప్రతి మహిళ కోటీశ్వరురాలు కావాలన్నా ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా లాభసాటి వ్యాపారాలు చేసి ఆదాయ వనరులను పెంచుకోవాలని తెలిపారు. వేసవికాలం దృష్ట్యా చేపల పెంపకం దారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, ఎ. పి. ఎం.లు, సి. సి.లు, మండల సమాఖ్య అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

# ఒకే దేశం ఒకే ఎన్నికపై సదస్సు




**ప్రజానావ, తాండూర్:**ఒకే దేశం ఒకే ఎన్నిక పై సదస్సును మండల కేంద్రంలోని విద్యా భారతి ఉన్నత పాఠశాలలో శనివారం బీజేపీ మండల అధ్యక్షులు దూడపాక భరత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. దీనికి మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి హాజరై మాట్లాడారు. ఈ దేశంలో ఒకే దేశం ఒకే ఎన్నిక నిర్వహించుకోవడంతో ఆర్థిక వ్యవస్థకు నష్టం జరగదన్నారు. దేశం మరింత అభివృద్ధిలోకి వెళ్లడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఓటింగ్ శాతం పెరగడానికి అవకాశం ఉంటుందని తద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థలో బలమైన ప్రజాస్వామ్యాన్ని నిర్మించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఎఫ్సీఐ సభ్యులు పులగం తిరుపతి, జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పాగిడి చిరంజీవి, సీనియర్ నాయకులు తుకారాం, కార్యక్రమ కన్వీనర్ మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కుమార్,మండల ఉపాధ్యక్షులు సిద్ధం మల్లేష్,చోక్కాల నాగభూషణ్,ఆవుల చందు, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు సంఘర్ష్ సీతాల్, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# శిశు మందిర్ 44వ వార్షికోత్సవం




**ప్రజానావ, ఇచ్చోడ:** ఇచ్చోడలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల 44వ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిలుగా బలరాం జాదవ్, ఆర్యన్ మహరాజ్, అన్నేల లక్ష్మణ్ హాజరయ్యారు. సరస్వతీ విద్యాపీఠం ఆదిలాబాద్ విభాగ్ కార్యదర్శి శ్రీ కట్టా నాగాచారి మాట్లాడుతూ సరస్వతీ శిశు మందిరాలలో చదువుతో పాటు సంస్కృతి,సాంప్రదాయాలు, దేశభక్తి అలవడతాయి అని,ఆధార భూత విషయాలైన శారీరక,మానసిక,నైతిక,ఆధ్యాత్మిక విషయాలు శిషుమందిరాలలో నేర్పిస్తారు అని అన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. గ్రామాభవృద్ధి కమిటీ సభ్యులు, పాఠశాల కమిటీ సభ్యులు, ప్రధానాచార్యులూ,ఆచార్యులు పాల్గొన్నారు.

# పోడు రైతులను ఇబ్బంది పెట్టొద్దు



**ప్రజానావ, చింతలమనేపల్లి :** పోడు రైతులను ఇబ్బంది పెట్టొద్దని బీజేపీ జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలోని గూడెం, దిందా, గంగాపూర్, కోర్సిని, కర్జెల్లీ, బూరెపల్లి, అంబగట్ట గ్రామాల్లో గల పోడు భూముల రైతులను అటవీ శాఖ అధికారులు ఇబ్బందులకు గురి చేయొద్దన్నారు. ఫారెస్ట్ అధికారులు రైతులు చేసుకునే పనులను అడ్డుకొవద్దని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బండి రాజేందర్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబెర్ ఎలుముల మల్లయ్య, చింతలమానపల్లి మండల అధ్యక్షుడు డోకె రామన్న, కౌటాల మండల అధ్యక్షులు కుంచాల విజయ్, మాజీ మండల అధ్యక్షులు తిరుపతి గౌడ్, ఒడిలా శంకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా ఏకతాటిపైకి రావాలి



- వచ్చే నెలలో బీసీ ప్రతినిధుల మహాసభ
- త్వరలో బీసీ నిపుణుల సమావేశం
- బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పొలాస నరేందర్

**ప్రజానావ, వేములవాడ:** బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా సామాజికంగా, విద్య, ఉపాధి తదితర రంగాల్లో అభివృద్ధి చెందేందుకు బీసీల ఐక్యత అవసరమని బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పొలాస నరేందర్ అన్నారు. శనివారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ బీసీల సాధికారితకు బీసీల్లో పెరిగిన అవగాహన, ఐక్యత ఆచరణ రూపం దాల్చేలా బీసీ స్వతంత్ర నిపుణులు కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం బీసీ మేధావులు, అనుభవజ్ఞులైన వివిధ కుల సంఘాల నేతలతో రౌండ్ టేబుల్ సమావేశాలకు ముందు రాజకీయాలకు అతీతంగా అనుభవజ్ఞులైన బీసీ నేతలతో త్వరలోనే సమావేశాన్ని నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. రౌండ్ టేబుల్ సమావేశం అనంతరం వేములవాడలో బీసీ ప్రతినిధుల సభను ఏర్పాటు చేయనున్నట్లు నరేందర్ తెలిపారు.

### చట్టబద్ధమైన రిజర్వేషన్లు సాదించుకోవాలి

ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ ఇంటింటా కులగణన సర్వే పారదర్శకంగా, సంపూర్ణంగా, పటిష్టవంతంగా, శాస్త్రీయంగా జరగకపోవడంతో గతంలో 51శాతం ఉన్న బీసీ జనాభా పెరగాల్సిందిపోయి 5 శాతం తగ్గించి 46శాతం చూపడం దారుణమన్నారు. ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగాల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, ఇచ్చిన హామీ మేరకు అసెంబ్లీలో రెండు బిల్లులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. అసెంబ్లీలో ఆమోదం తెలిపిన 42శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లులకు ఎలాంటి న్యాయపరమైన చిక్కులు లేకుండా చట్టబద్ధమైన రిజర్వేషన్లు సాదించుకోవాల్సిన అవసరం బీసీ సంఘాలకు ఉందన్నారు. అలాగే ఈ నెల 19న అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రూ.3,04,965 కోట్ల బడ్జెట్లో బీసీ సంక్షేమం కోసం బీసీలకు జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయించకపోవడంతో బీసీ వర్గాలు తీవ్ర నిరాశ, నిస్పృహలకు గురయ్యారన్నారు.

# దొంగ అరెస్ట్

## బంగారు ఆభరణాలు, నగదు స్వాధీనం




**ప్రజానావ, కాగజ్ నగర్ :** కాగజ్‌నగర్ పట్టణంలోని బలాజీనగర్ లో ఇటీవల కాలంలో చోటుచేసుకున్న మూడు దొంగతనాల కేసులో చోరీలకు పాల్పడిన దొంగను అరెస్ట్ చేసి, సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు కాగజ్‌నగర్ టౌన్ సీఐ పల్నాటి రాజేంద్ర ప్రసాద్ వెల్లడించారు. శనివారం కాగజ్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక బాలాజీనగర్ నివాసి నిందితుడు జంజిరాల ప్రదీప్ కాలనీలోని ఇండ్లలో ఎవరు లేని సమయాలను గుర్తించి దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి, నిందితుడిని గుర్తించి పట్టుకునేలా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ కేసును ఛేదించేందుకు సీసీ టీవి ఫుటేజీలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడమే కాకుండా నిఘా బృందాల సహాయంతో విస్తృత దర్యాప్తు నిర్వహించి, అనేక కోణాల్లో విచారణ జరిపిన అనంతరం, దొంగతనాలకు పాల్పడ్డ నిందితుడిని ఎట్టకేలకు గుర్తించి అరెస్ట్ చేశామని సీఐ తెలిపారు. నిందితుడి వద్ద నుండి 86.6 గ్రాముల బంగారు ఆభరణాలు, కారు, సెల్‌ఫోన్, రూ.12వేల నగదును స్వాధీనం చేసుకున్నారన్నారు. ఈ సమావేశంలో పట్టణ ఎస్ఐలు గట్ల సుధాకర్, సురేష్, యాదగిరి, క్రైం పార్టీ టీమ్ సభ్యులు ఫెరోజ్ హుస్సేన్, నాగరాజ్, రాజు, బేగ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




# విద్యారంగ సమస్యలపై ప్రశ్నిస్తే అరెస్టులా: ఏఐఎస్ఎఫ్

**ప్రజానావ, కోనరావుపేట:** ప్రభుత్వం విద్యారంగానికి 7శాతం మాత్రమే నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ కార్యక్రమం పిలుపులో భాగంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంగూరి రంజిత్‌ను తన స్వగ్రామం రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో ముందస్తు అరెస్టు చేసి కోనరావుపేట పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రశ్నిస్తే అక్రమ అక్రమ అరెస్టులు చేస్తున్నారని, అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలన్నారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని ఉద్యమాల గడ్డ ఉస్మానియా యూనివర్సిటీలో ఎలాంటి నిరసన కార్యక్రమాలు చేయకూడదని వైస్ ఛాన్సలర్ జారీచేసిన సర్క్యులర్‌ను వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. ఇది భావప్రకటన స్వేచ్ఛను హరిస్తోందని, రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. వెంటనే కాంగ్రెస్ ఎన్నికల సమయంలో చూపించిన మానిఫెస్టోలో ఉన్నవిధంగా ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్దఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

## ఏఐవైఎఫ్ నేతల అక్రమ అరెస్టులపై

# డీజీపీకి ఫిర్యాదు చేస్తాం

### ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ,మెస్రం భాస్కర్,



**ప్రజానావ, ఆదిలాబాద్:** రాష్ట్రవ్యాప్తంగా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఎటువంటి ప్రభుత్వ ముట్టడి కార్యక్రమాలకు పిలుపునివ్వకున్నా పోలీసులు అన్ని జిల్లాల్లో ఉన్న ఏఐవైఎఫ్ నేతలను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా కార్యదర్శి మెస్రం భాస్కర్ తీవ్రంగా ఖండించారు. ఈ అక్రమ అరెస్ట్ లపై డీజీపీకి ఫిర్యాదు చేస్తామని వారు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వామపక్ష కమ్యూనిస్టు పార్టీ సీపీఐ వాటి అనుబంధ ప్రజా సంఘాలు సమాజ హితాన్ని, ప్రజా వ్యతిరేక విధానాలపై కేంద్ర, రాష్ట్ర పాలకుల తీరును నిరసిస్తూ నిరంతరం పోరాటాలు, ఉద్యమాలు నిర్వహిస్తుందని, రాజీలేని పోరాటాలు చేపడుతాయన్నారు. ఏదేని కార్యక్రమాలున్నా ముందుగానే బహిరంగంగా కానీ ఇవేమీ పట్టకుండా పోలీసు యంత్రాంగం, ఇంటెలిజెన్స్, కాంగ్రెస్ ప్రభుత్వం గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్య పోకడలనే అనుసరిస్తున్నదని ధ్వజమెత్తారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను సైతం నీరుగార్చేలా అధికారుల పోకడలు అప్రజాస్వామికన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అరెస్ట్ చేసిన ఏఐవైఎఫ్ నేతలను భేషరతుగా విడుదల చేయాలని, ఆ అక్రమ అరెస్టులపై రాష్ట్ర డీజీపీని కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు.

# సీస్ సిబ్బందికి గౌరవ భృతి చెల్లించాలి

### డీటీఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ

**ప్రజానావ, సిరిసిల్ల:** స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్‌మెంట్ సర్వే (ఎస్ఈఏఎస్) 2023 నిర్వహించిన సిబ్బందికి వెంటనే గౌరవభృతిని చెల్లించాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్(డీటీఎఫ్) రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ జిల్లా విద్యాధికారిని కోరింది. ఈ మేరకు శనివారం డీఈఓ జనార్దన్ రావుని కలిసి దీనిపై మాట్లాడినట్లు పేర్కొన్నారు. సీస్ నిర్వహించి ఇప్పటికే చాలా రోజులైందని, అలాగే రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో గౌరవ భృతి చెల్లించడం కూడా జరిగిందని గుర్తుచేసినట్లు చెప్పారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇంతవరకు కూడా సీస్ నిర్వహించిన సిబ్బందికి గౌరవ భృతి చెల్లించలేదని, వెంటనే చెల్లించాల్సిందిగా డీఈఓను కోరినట్లు డీటీఎఫ్ పేర్కొంది. అయితే తాను ఇటీవలే జిల్లాలో చేరినందున త్వరలోనే చెల్లింపులు చేస్తామని డీఈఓ చెప్పినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ రాజన్న జిల్లా శాఖ అధ్యక్షుడు దొంతుల శ్రీహరి, ప్రధాన కార్యదర్శి అవురం సుధాకర్ రెడ్డి, జిల్లా కౌన్సిలర్ ఆర్.నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలి ఫ్లైఓవర్‌పై ప్రమాదం

### పదో తరగతి విద్యార్థిని దుర్మరణం

**ప్రజానావ, హైదరాబాద్:** గచ్చిబౌలి ఫ్లై ఓవర్ మీద ఘోర ప్రమాదం జరిగింది. బైక్‌ను బస్సు ఢీకొట్టడంతో ఒకరు మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని డెడ్‌బాడీని స్వాధీనం చేసుకున్నారు. అయితే మృతురాలు పదో తరగతి పరీక్ష రాసి తన్న అన్నతో కలిసి బైక్‌పై ఇంటికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు. గచ్చిబౌలి నుంచి లింగంపల్లి వైపు వెళ్తున్న వీరి బైక్.. ప్రమాదవశాత్తూ అదుపుతప్పి ఆర్టీసీ డబుల్ డెక్కర్‌బస్సు కింద పడింది. దీంతో విద్యార్థిని అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోగా, సోదరుడికి తీవ్ర గాయాలయ్యాయి. మృతురాలిని ప్రభాతి ఛత్రియ(16)గా పోలీసులు గుర్తించారు. గాయపడ్డ యువకుడు సుమన్ ఛత్రియను చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు. మృతురాలి నివాసంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

ఆదివారం 23 మార్చి 2025 కరీంనగర్








# ఆర్సీబీ శుభారంభం

**• తొలి మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌పై ఘన విజయం**

**• అర్ధ సెంచరీలతో రాణించిన కింగ్ కోహ్లీ, ఫిల్ సాల్ట్ • మూడు వికెట్లతో ఆకట్టుకున్న కృనాల్**

**కోల్‌కతా:** ఐపీఎల్ 2025 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) శుభారంభం చేసింది. డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో శనివారం జరిగిన ఆరంభ మ్యాచ్‌లో సమష్టిగా చెలరేగిన ఆర్సీబీ 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. బౌలింగ్‌లో కృనాల్ పాండ్యా దుమ్మురేపితే బ్యాటింగ్‌లో విరాట్ కోహ్లీ రఫ్ఫాడించాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన కేకేఆర్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 174 పరుగులు చేసింది. కెప్టెన్ అజింక్యా రహానే (31 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్స్‌లతో 56) హాఫ్ సెంచరీతో రాణించగా.. సునీల్ నరైన్ (26 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లతో 44), అంగ్‌క్రిష్ రఘువంశీ (22 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 30) కీలక ఇన్నింగ్స్ ఆడారు. ఆర్సీబీ బౌలర్లలో కృనాల్ పాండ్యా(3/29) మూడు వికెట్లు తీయగా..జోష్ హజెల్ వుడ్(2/22) రెండు వికెట్లు పడగొట్టాడు. సుయాశ్ శర్మ, రసిఖ్ సలామ్, యశ్ దయాల్ తలో వికెట్ తీశారు. రహానే- నరైన్ ధాటికి ఓ దశలో కేకేఆర్ 220 ప్లస్ స్కోర్ చేసేలా కనిపించింది. కానీ కృనాల్ పాండ్యా సంచలన బౌలింగ్‌తో కేకేఆర్‌ను సాధారణ స్కోర్‌కే కట్టడి చేశాడు. అనంతరం ఆర్సీబీ 16.2 ఓవర్లలో 3 వికెట్లకు 177 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. విరాట్ కోహ్లీ(36 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 59 నాటౌట్), ఫిల్ సాల్ట్(36 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లతో 56) హాఫ్ సెంచరీలతో రాణించారు. కెప్టెన్ రజత్ పటీదార్(16 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 34 ) దూకుడుగా ఆడాడు. కేకేఆర్ బౌలర్లలో వరుణ్ చక్రవర్తి, సునీల్ నరైన్, వైభవ్ అరోరా తలో వికెట్ తీసారు.

### అదిరిపోయే ఆరంభం..

175 పరుగుల లక్ష్య చేధనలో ఆర్సీబీ అదిరిపోయే ఆరంభం దక్కింది. తొలి ఓవర్ నుంచే ఓపెనర్ ఫిల్ సాల్ట్ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగగా.. కోహ్లీ కూడా అతనితో పోటీ పడి బౌండరీలు బాదాడు. దాంతో ఆర్సీబీ పవర్ ప్లేలోనే వికెట్ నష్టపోకుండా 80 పరుగులు చేసింది. అనంతరం కేకేఆర్ స్పిన్నర్లను బరిలోకి దించగా.. ఈ జోడీ అదే జోరు కనబర్చింది. ఈ క్రమంలో ఫిల్ సాల్ట్ 25 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. ధాటిగా ఆడే క్రమంలో వరుణ్ చక్రవర్తి బౌలింగ్‌లో ఫిల్ సాల్ట్ క్యాచ్ ఔటవ్వడంతో తొలి వికెట్‌కు నమోదైన 95 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది.

### కోహ్లీ విధ్వంసం..

క్రీజులోకి దేవదత్ పడిక్కల్ రాగా.. . ఆర్సీబీ 9.5 ఓవర్లలో 100 పరుగులు చేసింది. విరాట్ కోహ్లీ 30 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. దూకుడుగా ఆడే ప్రయత్నంలోనే పడిక్కల్(10) ఔటవ్వగా.. బ్యాటింగ్‌కు వచ్చిన రజత్ పటీదార్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. భారీ షాట్లతో వేగంగా పరుగులు చేశాడు. విజయం ముంగిట అతను ఔటవ్వగా.. లివింగ్ స్టోన్(15 నాటౌట్) తనదైన షాట్లతో విజయ లాంఛనాన్ని పూర్తి చేశాడు. అంతకుముందు కింగ్ కోహ్లీ చరిత్ర సృష్టించాడు. ఐపీఎల్‌లో నాలుగు జట్లపై 1000 ప్లస్ రన్స్ చేసిన తొలి ఆటగాడిగా రికార్డ్ సాధించాడు. ఈ మ్యాచ్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ ఫామ్‌ను కొనసాగిస్తూ విరాట్ కోహ్లీ (36 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 59 నాటౌట్) విధ్వంసకర హాఫ్ సెంచరీతో చెలరేగాడు. ఈ క్రమంలోనే కేకేఆర్‌పై 1000 పరుగుల మైలురాయిని పూర్తి చేసుకున్నాడు. కేకేఆర్‌తో పాటు పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్లపై కూడా వెయ్యికి పైగా పరుగులు చేశాడు. కోహ్లీ మినహా మరే ఆటగాడు ఐపీఎల్‌లో ఈ ఫీట్ సాధించలేదు. డేవిడ్ వార్నర్.. పంజాబ్ కింగ్స్, కేకేఆర్‌లపై మాత్రమే 1000 ప్లస్ రన్స్ చేయగా.. రోహిత్ శర్మ(కేకేఆర్, ఢిల్లీ క్యాపిటల్స్), శిఖర్ ధావన్ చెన్నై సూపర్ కింగ్స్‌పై మాత్రమే 1000 ప్లస్ రన్స్ చేశాడు. ఇదిలాఉంటే ఈ మ్యాచ్‌తో విరాట్ కోహ్లీ టీ20 ఫార్మాట్‌లో 400 మ్యాచ్‌ల మైలురాయిని అందుకున్నాడు. ఈ ఘనత సాధించిన మూడో భారత ఆటగాడిగా నిలిచాడు. రోహిత్ శర్మ 448 మ్యాచ్‌లతో ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉండగా.. దినేశ్ కార్తీక్ 412 మ్యాచ్‌లతో కోహ్లీ కంటే ముందున్నాడు. 400 టీ20ల్లో విరాట్ కోహ్లీ 98 హాఫ్ సెంచరీలు నమోదు చేశాడు. ఇందులో 9 శతకాలు కూడా ఉన్నాయి. ఐపీఎల్‌లో 38.95 సగటుతో 8063 పరుగులు చేశాడు. ఇందులో 8 శతకాలతో పాటు 56 హాఫ్ సెంచరీలున్నాయి.

## ముంబయిని ట్రోల్ చేసిన ఆర్సీబీ



**ముంబయి:** ఐపీఎల్ 2025 ప్రారంభానికి ముందు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వివాదానికి తెర తీసింది. ముంబయి ఇండియన్స్ కెప్టెన్సీ మార్పు జరిగిన తీరును ఎగతాళి చేస్తున్నట్లుగా ఉన్న ఆర్సీబీ వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆర్సీబీకి చెందిన 'మిస్టర్ నాగ్స్' ఆర్సీబీ కొత్త కెప్టెన్ రజత్ పటిదార్‌తో ముచ్చటిస్తున్న సందర్భంలో ముంబయి ఇండియన్స్‌ను ట్రోల్ చేశాడు. ఇంతకీ అతడు ఏమన్నాడంటే 'పటీదార్ మొత్తానికి నువ్వు కెప్టెన్ అయ్యావు. ఆర్సీబీ గత కెప్టెన్లు నీ ఎంపికకు మద్దతు ఇచ్చారు. విరాట్, డుప్లెసిస్ నీకు శుభాకాంక్షలు తెలిపారు. అయితే ఐపీఎల్‌లో మిగతా జట్ల కెప్టెన్సీ మార్పు కూడా ఇలాగే జరిగిందని నువ్వు అనుకుంటున్నావా' అని అడిగాడు. దానికి పటీదార్ కాంట్రపర్సీలకు ఛాన్స్ ఇవ్వకుండా 'నన్ను మన్నించండి. నాకు ఆ విషయాలేమీ తెలియవు' అని తెలివిగా చెప్పి తప్పించుకున్నాడు. దీనికి 'రజత్ నీకు నిజంగా తెలియదా? అయితే ఎందుకు నవ్వుతున్నావు అంటే నీ ఉద్దేశం అనే కదా!' (ముంబయి ఇండియన్స్‌కు తెలియదు అనే అర్థంలో) అని మిస్టర్ నాగ్ అన్నాడు. పటీదార్- నాగ్స్‌కు మధ్య జరిగిన ఈ చిట్‌చాట్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అయితే గతేడాది హార్దిక్ పాండ్యను ముంబయి తిరిగి జట్టులోకి తీసుకుంది. రోహిత్ శర్మ స్థానంలో పాండ్యను మేనేజ్?మెంట్ కెప్టెన్‌గా నియమించింది. ఈ నిర్ణయాన్ని రోహిత్ అభిమానులు తీవ్రంగా వ్యతిరేకించారు. దీంతో హార్దిక్- రోహిత్ మధ్య విభేదాలు తలెత్తాయని, ఇది డ్రెస్సింగ్ రూమ్‌లో ఉద్రిక్తతలకు దారి తీసిందనే ప్రచారం జరిగింది. ఇక హార్దిక్ ఆ సీజన్?లో ఫ్యాన్స్‌కు టార్గెట్ అయ్యాడు. అతడిని తీవ్రంగా ట్రోల్ చేశారు.



# మహీరా ప్రేమలో మహ్మద్ సిరాజ్?

### ఎటువంటి రిలేషన్ లేదన్న సిరాజ్

**హైదరాబాద్:** క్రికెట్ అభిమానులకు మహ్మద్ సిరాజ్ గురించి చెప్పాల్సిన అవసరం లేదు. ఈ యంగ్ క్రికెటర్ తెలుగు ప్రజల్లోనూ పాపులర్. హైదరాబాదీ యువకుడు కావడంతో ఈ టీం ఇండియా క్రికెటర్ మీద మనోళ్లు ఇంకాస్త ఎక్కువ అభిమానం చూపిస్తారు. ఇతను ఓ హిందీ అమ్మాయితో డేటింగ్ చేస్తున్నాడని పుకార్లు వచ్చాయి. సదరు రూమర్లను సిరాజ్ ఖండించారు. అసలు ఎవరు ఆ మహీరా శర్మ ఆమె బ్యాగ్రౌండ్ ఏంటి? మహీరా శర్మతో తనకు ఎటువంటి రిలేషన్ లేదని మహ్మద్ సిరాజ్ స్పష్టం చేశారు. అసలు వీళ్లిద్దరి మధ్య ప్రేమ ఉందనే పుకారు ఎప్పుడు మొదలైందో తెలుసా? రెండు సంవత్సరాల క్రితం! ఇన్‌స్టాగ్రామ్‌లో మహీరా శర్మ పోస్ట్ చేసిన ఒక ఫోటోను 2023లో మహ్మద్ సిరాజ్ లైక్ చేశారు. అప్పట్నుంచి ఇద్దరి మధ్య ప్రేమ ఉందని, డేటింగ్‌లో ఉన్నారనే ప్రచారం మొదలైంది. ఒకానొక సమయంలో మహీరా తల్లి ఆ వార్తలను ఖండించారు కూడా! అయినా ఆ ప్రచారం ఆగలేదు. అయితే ఇప్పుడు మహ్మద్ సిరాజ్ ఆ వార్తలను ఖండించారు. ముంబైలో మార్చి 20న ఒక అవార్డు వేడుకకు మహీరా శర్మ హాజరు కాగా... ఐపీఎల్ గురించి ఫోటోగ్రాఫర్లు టీజ్ చేశారు. మీకు ఇష్టమైన టీమ్ ఏది? అంటూ కాసేపు ఆట పట్టించారు. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మహ్మద్ సిరాజ్ దృష్టి వరకు వచ్చింది. దాంతో పాపారాజీ ఫోటోగ్రాఫర్లకు తనకు సంబందించిన క్వశ్చన్స్ అడగవద్దని రిక్వెస్ట్ చేశారు. తమ మధ్య రిలేషన్షిప్ ఉందనేది పూర్తిగా నిరాధారమైన వార్త అని, అందులో వాస్తవం లేదని స్పష్టం చేశారు. మహ్మద్ సిరాజ్ గాళ్ ఫ్రెండ్ అంటూ ప్రచారంలో ఉన్న మహీరా శర్మ ఎవరో తెలుసా? ఆమెది జమ్మూ అండ్ కశ్మీర్. నవంబర్ 25, 1997లో జన్మించింది. ఉన్నత చదువుల కోసం ముంబై షిఫ్ట్ అయ్యింది. బిగ్ బాస్ సీజన్ 13లో పార్టిసిపేట్ చేయడం ద్వారా మహీరా శర్మ పాపులర్ అయ్యింది.



# అనూహ్యంగా ఆర్సీబీలోకి వచ్చా

### విరాట్ కోహ్లీ కీలక వ్యాఖ్యలు

**కోల్‌కతా:** భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ గురించి అందరికీ తెలిసిందే. చాలా రికార్డులను తన ఖాతాలో వేసుకుని ప్రపంచవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్నాడు. ఇక ఐపీఎల్లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు తరపున ఈ ఏడాదితో కలిపి వరుసగా 18 సీజన్లు ఆడబోతున్నాడు. లీగ్ లో విరాట్ మినహా మరే క్రికెటర్ ఇంతకాలం ఒకే జట్టు తరపున ఆడిన దాఖలా లేదు. అయితే నిజానికి విరాట్ ను 2008 ఐపీఎల్ వేలంలో ఢిల్లీ డేర్ డెవిల్స్ (ఇప్పుడు ఢిల్లీ క్యాపిటల్స్) కొనుగోలు చేయాల్సింది. అయితే వారి లెక్కలు తప్పడంతో విరాట్ లాంటి బ్యాటర్ ను మిస్ చేసుకున్నారు. అప్పుడున్న పరిస్థితుల్లో కోహ్లీ కంటే ఒక పేసరే మిన్న అని ఢిల్లీ ఆలోచించడంతో ఆర్సీబీ చెంతకు కోహ్లీ చేరాడు. అప్పుడు జరిగిన విషయాలను తాజాగా కోహ్లీ గుర్తు చేసుకున్నాడు. 2008 అండర్ -19 వన్డే ప్రపంచకప్ ముగిశాక, తనపై ఢిల్లీకి ఆసక్తి ఉందని తెలిసిందని, తనను వాళ్లు పిక్ చేస్తారని భావించినట్లు కోహ్లీ తెలిపాడు. అయితే అనూహ్యంగా తాను ఆర్సీబీకి వచ్చానని కోహ్లీ చెప్పుకొచ్చాడు. అండర్-19 ప్రపంచకప్ కప్ ముగిశాక ఇందులో పాల్గొన్న ఆటగాళ్ల కోసం ప్రత్యేకంగా వేలం నిర్వహించారు. అయితే ఢిల్లీ తొలుత తన వైపు ఆసక్తి చూపించినా, అప్పుడున్న పరిస్థితుల్లో పేసర్ ప్రదీప్ సాంగ్వాన్ వైపు ఫోకస్ పెట్టారని చెప్పుకొచ్చాడు. ఎందుకంటే అప్పటికే వాళ్ల బ్యాటింగ్ టీమ్ లో వీరేంద్ర సెహ్వాగ్, శిఖర్ ధావన్, గౌతం గంభీర్, దినేశ్ కార్తీక్, మనోజ్ తివారీ లాంటి దేశీ ప్లేయర్లతోపాటు తిలకరత్నే దిల్షాన్, ఏబీ డివిలియర్స్ వంటి ఇంటర్నేషనల్ స్టార్లు ఉన్నారని అందుకే వారికి పెద్దగా బ్యాటర్ అవసరం పడలేదని కోహ్లీ విశ్లేషించాడు. అందుకే ఆ టోర్నీలో సత్తా చాటిన సాంగ్వాన్‌ను తీసుకుని, బౌలింగ్‌ను పటిష్ట పరుచుకున్నాడని తెలిపాడు.

## అట్టహాసంగా ఐపీఎల్


# అదిరిపోయే ఆరంభం

### ఘనంగా ప్రారంభమైన ఐపీఎల్ 2025 సీజన్

### వేడుకలను ప్రారంభించిన షారుఖ్ ఖాన్

### పాటలతో అలరించిన శ్రేయా ఘోషల్

**కోల్‌కతా:** అదిరిపోయే ఆరంభ వేడుకల మధ్య ఐపీఎల్ 2025 సీజన్ ఘనంగా ప్రారంభమైంది. ఈ ఆరంభ వేడుకలను బాలీవుడ్ బాద్ షా షారుఖ్ ఖాన్ ప్రారంభించగా.. ప్రఖ్యాత సింగర్ శ్రేయా ఘోషల్ తన మధురమైన పాటలతో అలరించారు. ఆమి ఝే తోమర్ పాటతో మొదలు పెట్టిన శ్రేయా.. మా తుఝే సలాం సాంగ్‌తో తన ప్రదర్శనను ముగించారు. తన ప్రత్యేకమైన పాటను 10 ఫ్రాంచైజీలకు అంకితమిచ్చారు. అయితే ఆడియో క్వాలిటీ సరిగ్గా లేదని స్టేడియంలోని చాలా మంది అభిమానులు ఫిర్యాదు చేశారు. అనంతరం దిశా పటానీ తన డ్యాన్స్‌తో ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. పలు హిందీ సాంగ్స్‌కు దిశా పటానీ చిందేసింది. ఆ తర్వాత ప్రముఖ ర్యాపర్ కరణ్ ఆజ్లా తన గాత్రంతో అభిమానులను అలరించాడు. అనంతరం షారూఖ్ ఖాన్ ఈ వేడుకలకు హోస్ట్‌గా వ్యవహరించాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీని స్టేజీపైకి ఆహ్వానించాడు. 18 సీజన్లుగా ఆడుతూ అద్భుత ప్రదర్శన కనబర్చిన ఆటగాడిగా అతనిపై ప్రశంసల జల్లు కురిపించాడు. కోహ్లీతో సరదాగా మాట్లాడిన షారూఖ్ ఖాన్.. అనంతరం కేకేఆర్ సెన్సేషన్ రింకూ సింగ్‌ను కూడా స్టేజీపైకి ఆహ్వానించాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి గోల్డెన్ జనరేషన్ ఆటగాళ్లకు కుర్రాళ్లు పోటీ ఇస్తారా? అని రింకూ సింగ్‌ను ప్రశ్నించగా.. తాను కూడా ఆ జనరేషన్ ఆటగాడినేని, వాళ్లు ఓల్డ్ జనరేషన్ కాదని బదులిచ్చాడు. అనంతరం రింకూ సింగ్‌తో కలిసి షారూఖ్ ఖాన్ డ్యాన్స్ చేయగా.. విరాట్ కోహ్లీ పడి పడి నవ్వుకున్నాడు. ఆ తర్వాత కోహ్లీ కూడా షారూఖ్‌తో కలిసి డ్యాన్స్ చేశాడు.అనంతరం బీసీసీఐ పెద్దలతో పాటు ఆరంభ వేడుకల్లో పాల్గొన్న సెలెబ్రిటీలను స్టేజీపైకి షారుఖ్ ఖాన్ ఆహ్వానించగా.. కేకేఆర్, ఆర్సీబీ కెప్టెన్లు అజింక్యా రహానే, రజత్ పటీదార్‌లు ట్రోఫీని స్టేజిపైకి తీసుకొచ్చారు. బీసీసీఐ పెద్దలంతా కలిసి భారీ కేకును కట్ చేసి ఐపీఎల్ 2025 సీజన్‌ను ప్రారంభించారు. జాతీయ గీతంతో ఆరంభ వేడుకలను ముగించారు.



ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
8 కరీంనగర్ ఆదివారం 23 మార్చి 2025



# రష్మిక కోసమే స్పెషల్ సాంగ్

నేను గైడ్ చేస్తా.. నేను గైడ్ చేస్తా అంటూ కళ్లముందు సూపర్ సక్సెస్ ఊరిస్తుంటే, ఎవరైనా వద్దంటారా? చూసీ చూడనట్టు ఊరుకుంటారా? నేర్చుకోవడానికి.. ఫాలో కావడానికి నేను రెడీ అంటూ ముందడుగేస్తారా? మిగిలిన వాళ్ల సంగతేమోగానీ... మురుగదాస్ మాత్రం ఈ విషయంలో ఒన్ స్టెప్ ఫార్వర్డ్ ఉన్నట్టే అనిపిస్తోంది. ఇంతకీ ఆయన ఏం చేశారు? అదీ సంగతి. రష్మికలో డ్యాన్సింగ్ టాలెంట్ ఇంత ఉందా? అని ఏ సినిమాకు ఆ సినిమా.. ఏ పాటకు ఆ పాట ఆశ్చర్యపరుస్తూనే ఉన్నాయి. సరిగ్గా దాన్నే అర్థం చేసుకున్నారు మురుగదాస్. ఇప్పుడు తాను చేస్తున్న సికందర్‌లోనూ ఆ విషయాన్నే హైలైట్ చేసేయాలని ఫిక్సయ్యారు. కెమెరా ముందు రష్మిక ఉంటే.. అటూ ఇటూ చూడటం ఎందుకనుకున్నారేమో.. ఆమె మీద సాంగ్స్ గట్టిగానే ప్లాన్ చేశారు. మామూలుగానే బాలీవుడ్‌లో పాటల చిత్రీకరణ గ్రాండ్‌గా ఉంటుంది. అందులోనూ ఇప్పుడు సికందర్ విషయంలో మరింత ప్రెస్టీజియస్‌గానే తీసుకున్నారనే విషయం ఇట్టే అర్థమైపోతోంది. ఈద్ కానుకగా సికందర్‌ని రిలీజ్ చేస్తున్నారు మురుగదాస్. ఈ నెల 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. రష్మిక ఈ సికందర్‌లో ఎలా కనిపిస్తారో, ఎంత మెస్మరైజ్ చేస్తారో చూడ్డానికి ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు నేషనల్ క్రష్ ఫ్యాన్స్.



# టాలీవుడ్‌పై అవికాగోర్ ఆశలు

చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ ద్వారా దక్షిణాది ప్రేక్షకులకు ఇష్టమైన నటిగా మారింది అవికా గోర్. బాలనటిగా బుల్లితెరపై సందడి చేసిన ఈ అమ్మడు.. ఇప్పుడు హీరోయిన్‌గా వెండితెరపై అలరిస్తుంది. ఈ అమ్మడి అందాలకు కుర్రాళ్ళు ఫిదా అవుతున్నారు. చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ తో తెలుగు వారికి బాగా దగ్గరయ్యింది అవికా గోర్. చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ తో తెలుగు వారికి బాగా దగ్గరయ్యింది అవికా గోర్. ఆ తర్వాత రాజ్ తరుణ్ నటించిన ఉయ్యాలా జంపాల సినిమాతో హీరోయిన్ గా వెండితెరకు పరిచయమైంది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఇందులో ఆమె నటనకు మంచి మార్కులు పడ్డాయి. సినిమా కూడా హిట్ కావడంతో వరుసగా అవకాశాలు వచ్చాయి. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ సినిమాలు చేసి మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ. గత కొద్దిరోజులుగా అవికా గోర్ తెలుగు సినిమాలకు దూరంగా ఉంటుంది. బాలీవుడ్ లో ఎక్కువగా ఫోకస్ పెట్టింది. అక్కడ సినిమాలు, వెబ్ సిరీస్ లు చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఇక ఇప్పుడు తెలుగులో మరోసారి అదృష్టం పరీక్షించుకుంది. అది సాయి కుమార్ హీరోగా షణ్ముఖ అనే సినిమాలో నటించింది. హారర్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ సినిమా శుక్రవారం విడుదలైంది. ఆశించిన స్థాయిలో ఈ సినిమాలో ఆకట్టుకోలేకపోయింది. మరి ఈ సినిమా తర్వాత వరుసగా సినిమాలు చేస్తుందా లేదా అన్నది చూడాలి.


# ఏ హీరోతో డేట్ చేయొద్దని నిధి అగర్వాల్ రూల్

సవ్యసాచి సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది యువ కథానాయకి నిధి అగర్వాల్. ఈ సినిమా అనంతరం మిస్టర్ మజ్ను చేసిన కూడా రెండు సినిమాలు పెద్దగా బ్రేక్‌ని అందించలేకపోయాయి. అయితే పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన 'ఇస్మార్ట్‌శంకర్'తో బ్లాక్‌బాస్టర్ హిట్ కొట్టేసింది ఈ భామ. ఆ తర్వాత తెలుగుతో పాటు తమిళ చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. అయితే ఈ భామ తన కెరీర్ ప్రారంభంలో జరిగిన ఒక సంఘటన గురించి తాజాగా పంచుకుంది. తన మొదటి సినిమా టైంలో హీరోతో డేట్ చేయవద్దని చిత్రయనిట్ బాండ్ రాయించుకున్నారని తెలిపింది. బాలీవుడ్ సీనియర్ నటుడు జాకీ ష్రాఫ్ తనయుడు టైగర్ ష్రాఫ్ హీరోగా నటించిన 'మున్నా మైఖేల్' సినిమాతో బాలీవుడ్‌లో నా సినీ ప్రస్థానం మొదలైంది. ఈ సినిమాకు ఒకే చెప్పిన తర్వాత చిత్రయూనిట్ నాతో ఒక కాంట్రాక్ట్‌పై సంతకం చేయించింది. ఆ కాంట్రాక్ట్‌లో సినిమాకు సంబంధించి నేను పాటించాల్సిన నియమాలు ఉన్నాయి. అందులో'నో డేటింగ్' అనే షరతు కూడా ఉంది. దానికి అర్థం సినిమా కంప్లీట్ అయ్యేవరకు నేను హీరోతో నేను డేటింగ్ చేయకుడదని. అయితే ఇది చూడాకుండా నేను సంతకం పెట్టాను. తర్వాత ఈ విషయం తెలిసి నేను చాలా షాక్ అయ్యాను. నటీనటులు ప్రేమలో పడితే పనిపై శ్రద్ధ తగ్గుతుందని టీమ్ భావించి ఉంటుంది. అందుకే ఇలాంటి నిబంధనలు జోడించి ఉంటారని అనుకున్నానంటూ నిధి చెప్పుకోచ్చింది. సినిమాల విషయానికి వస్తే.. నిధి ప్రస్తుతం పవన్ కళ్యాణ్‌తో కలిసి 'హరి హర వీరమల్లు' చిత్రంలో నటిస్తుంది. ఈ చిత్రం మే 09న ప్రేక్షకుల ముందుకు రానుంది.



# సమంత ఓటీటీలకే పరిమితమా?

సోషల్ మీడియాలో నాన్ స్టాప్‌గా ట్రెండ్ అవుతోంది సమంత పేరు. ఇంత సడన్‌గా ఇప్పుడు ట్రెండింగ్‌లో ఎందుకున్నట్టు అని ఆరా తీస్తే ఆసక్తికరమైన విషయాలే బయటపడ్డాయి. అందులోనూ సమంత వారందరికీ థాంక్స్ చెప్పిన విషయాన్ని ఇష్టంగా షేర్ చేస్తున్నారు నెటిజన్లు. ఇంతకీ సామ్ థాంక్స్ ఎందుకు చెప్పినట్టు? చూసేద్దాం పదండి... సిటాడెల్ హనీ బన్నీని పూర్తి చేయడమే నేనందుకున్న పెద్ద అవార్డు అని ఓపెన్ అయ్యారు సామ్. సిటాడెల్ షూట్‌లో ఎన్నో సార్లు స్పృహ తప్పి పడిపోయిన విషయాన్ని మళ్లీ మళ్లీ గుర్తుచేసుకుంటున్నారు సూపర్‌లేటివ్ లేడీ సమంత. సిటాడెల్ సమయంలో తన సహనాన్ని తానే మెచ్చుకున్నట్టు చెప్పారు. మిమ్మల్ని మీరు మెచ్చుకోవడం కాదు మేడమ్... అవార్డులు కూడా మిమ్మల్ని వెతుక్కుంటూ వస్తున్నాయని అంటున్నారు నెటిజన్లు. ఓటీటీ అవార్డుల వేడుకలో ఉత్తమ నటిగా అవార్డు తీసుకున్నారు సామ్. నామినేషన్లలో చాలా మంది సామ్‌కి ఇష్టమైన నటీమణులున్నారట.. అయినా తనకు అవార్డు రావడం ఆనందంగా ఉందంటున్నారు సామ్. సామ్.. నార్త్ కే పరిమితమవుతారా? ఓటీటీలకే ఫిక్సవుతారా? అంటూ రకరకాల వార్తలు వైరల్ అవుతున్నాయి. నిర్మాతగానూ ఓ స్టెప్ ముందుకేశారు సామ్. ఆమె ఇలాంటివి ఎన్ని చేసినా రాని హై.. జస్ట్ ఓ సినిమాకు సైన్ చేస్తే తమకు వచ్చేస్తుందన్నది ఫ్యాన్స్ ఫీలింగ్. ఇంతకీ సామ్.. ఫ్యాన్స్ మాటల్ని పట్టించుకుంటున్నట్టేనా...?



Printed, Published and Owned by **Adula Thirupathi,** and Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, and Published from 2-5-23, Mudhiraj street,Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi. RNI NO : TELTEL/2023/87657** Email: prajanaava@gmail.com. Phone No: **99484 33277.**